VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర

7-01935

సంపుటి 14 సంచిక 343] విజయవాడ • 1-3-1965 సోమవారం [4 పేజీలు 8 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	పీజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2:65	2 90

"ఉత్తర వియత్నామ్‌పై కొత్త దాడికి అమెరికా సన్నద్ధత"
స్వవ చైనా వార్తా సంస్థ వ్యాఖ్య

హాంకాంగ్, ఫిబ్రవరి 28
ఉత్తర వియత్నామ్‌పై కొత్త దురాక్రమణ చర్యలకు అమెరికా సన్నద్ధమవుతున్న వాషింగ్టన్‌లో విన్న వెలువడినట్టు శ్వేతపత్రం పరిశీలిస్తే వెల్లడౌతున్నదని నవ చైనా వార్తా సంస్థ నేడు వ్యాఖ్యానించింది.

గుత్తకంపెనీలపై దాదాపు 40 కోట్ల పన్ను తగ్గింపు : గుప్తధనం 60 శాతం బ్యాంకులో కట్టినవారిపై చర్యలుండవని హామీ

1965-66 బడ్జెటును లోక్‌సభలో ప్రవేశపెడుతూ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రకటన

వ్యక్తిగత ఆదాయాలు, కాలిజోళ్లు సైకిల్ టైర్లు, ట్యూబులపై పన్ను తగ్గింపు

ఎస్టేట్ డ్యూటీ, బహుమతి పన్నులలో మినహాయింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

పరిశ్రమలకు పెట్టుబడి, వనరుల సేకరణకు దోహదం చేసే పేరుతో వచ్చే సంవత్సరం గుత్తకంపెనీలపైపన్నులను సుమారు 40 కోట్లు తగ్గించడానికి ప్రతిపాదన చేస్తూ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక్‌సభలో 1965-66 బడ్జెట్ నేడు ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్నుతో కలిపివేసే పేరుతో సూపర్‌టాక్స్‌నూ, సంపద పన్ను, తదితర ప్రత్యక్ష పన్నులను కూడ తగ్గించారు.

ఇక పరోక్ష పన్నుల విషయంలో, కాలిజోళ్లు, సైకిల్ విడిభాగాలు, సైకిల్‌టైర్లు, ట్యూబులు, ప్రింటింగ్, పైపింగ్ మొదలగు వాటికి ఉపయోగించే పేపరు, పిల్కుగుడ్డలు, గ్రామఫోనులు, చుట్టలు, వెండి మొదలగు వాటిపై, ముతకరకం రేయాన్ నూలు మొదలగు నరుకుపై డ్యూటీ తగ్గించారు ఇందుమూలంగా 29½ కోట్లు ఆదాయం నష్టమవుతుందని అంచనా అయితే అదే సమయంలో స్టెయిన్‌లెస్‌స్టీల్ ముడిపత్తి, ఇనుము పరికరాలు మొదలగు వాటిపై దిగుమతి సుంకాలు, ఉక్కు మొదలగు వాటిపై డ్యూటీలు పెంచారు

కాలిజోళ్ళు, సైకిల్ విడిభాగాలు, టైర్లు, ట్యూబులు ప్రింటింగు పేపరు వ్రాయడానికి వినియోగించే పేపరు, వీటిపై ఎక్సైజు సుంకాలు తొలగించినట్లు శ్రీ కృష్ణమాచారి ప్రకటించారు.

ప్రస్తుత వ్యవస్థలో వి అవకతవకలను తొలగించడానికి ఎక్కడైతే అవసరమో ఆ ప్రాంతాలలో పరోక్షపన్నులను పెంచుతామని అన్నారు.

ఎక్సైజు సుంకాల తగ్గింపువల్ల 1965-66 లో 27 కోట్ల 50 లక్షలు ఆదాయం ప్రభుత్వానికి నష్టమవుతుందనీ, ఇందువల్ల కలిగేలాభం వినియోగదారులకుకలుగకుండాపోయినట్లయితే ఈ పన్నులను తిరిగి విధిస్తామన్నాడు

దిగుమతి చేసుకోనే పత్తి కిలోగ్రాంపై 50 పైసల చొప్పున దిగుమతి సుంకం విధిస్తామని అన్నాడు.

రాగి, రాగి మిశ్రమంపైన ఎక్సైజు పన్నును టన్నుకు 3 వందల రూపాయలనుండి వెయి రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారు

ఎక్సైజు పన్నుల పద్ధుబాట్లవల్ల మొత్తం ఎక్సైజుపన్నులు 14½ కోట్లు పెరుగుతుందన్నారు.

స్టెయిన్‌లెస్‌స్టీల్‌పై దిగుమతి సుంకం ముప్పైశాతం నుండి నూరు శాతానికి పెంచుతున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు.

ఎక్సైజ్ సుంకాల విషయంలో ఆర్థిక మంత్రి సాంకేతిక మయినకొన్ని సర్దుబాట్లను ప్రకటించారు. ఈ సర్దుబాట్లు సిగరెట్లు, టైర్ల విషయంలో ప్రధానంగా ఉంటాయని. దీనివల్ల సిగరెట్ల ద్వారా 40 లక్షలు, టైర్ల ద్వారా 30 లక్షలు ఆదనంగా రెవెన్యూ పెరుగుతుందని చెప్పారు.

దిగుమతి సరుకులమీద, విలువనుబట్టి వేసే 10 శాతం కస్టమ్స్‌పన్ను కొనసాగుతుంది.

మరిన త్తి దిగుమతిమీద కిలోకు 50 పైసలు చొప్పున దిగుమతిసుంకం పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఎగుమతిసరకుల పరిశ్రమలకు కొన్ని కొకర్యాలను ఆర్థికమంత్రి ప్రకటించారు.

దిగుమతి సరకులకు బాటి విలువలో 15 శాతంవరకు క్లెయిమ్స్ సర్టిఫికెట్లు ఇస్తామన్నారు అయితే ఇలా యిచ్చే సహాయం వస్తువులనుబట్టి మారుతూవుంటుందనిచెప్పారు.

కంపెనీలపైన వేసే పన్నుల భారతన వర్తదికి ఆర్థిక మంత్రి అనేక మార్పులు ప్రతిపాదించారు. అయితే పాతవిధానం ప్రధాన లక్షణాలలో మార్పువుండదని అన్నారు.

డివిడెండ్ల మీద పన్నుల విషయంలో కొత్త కొకర్యాలు ఏమీ ఉండవని, స్పష్టం చేశారు.

తప్రస్తుతంవున్న పన్నులను బట్టి చూస్తే చాలా సంవత్సరాల తర్వాత వచ్చే సంవత్సరానికి మొత్తం మీద 10 కోట్లు మిగులు వుంటుందని భావిస్తున్నామని అన్నారు.

అభివృద్ధి రిబేటును 15శాతానికి తగ్గించాలని సూచించారు. ఈ తగ్గింపు ఆదాయం పన్ను పద్దుల 5 వ షెడ్యూలులోని పరిశ్రమలకు వర్తించదు.

ఆనసమర్థత అధికంగావున్న పద్దుబాలనుండి మరోపోటికి తరలించే పరిశ్రమలకు ఆర్థిక మంత్రి కొన్ని కొకర్యాలు కల్పించాలని ప్రతిపాదించారు. అటువంటి పరిశ్రమలకు చెందిన భూమి వగైరా అమ్మగా వచ్చిన నిధులమీద, తిరిగి పెట్టే పెట్టుబడిమీద వేసే పన్నులు తగ్గించాలని అవసరమైతే రద్దు చేయాలని అన్నారు.

తేయాకు పరిశ్రమ ఆర్థిక వ్యవహారాల పరిశీలన కమిటి సిఫారసులను కొద్ది సవరణలతో ఆర్థికమంత్రి ఆమోదించారు.

పద్దుణ ప్రాంతాలలోని ఆస్తులమీద ఆదనంగా సంవదనను పెరుగుతుంది లక్ష అంతకంటే ఎక్కువ జనాభా వున్న పట్టణాలలో ఈ పెంపుదల వర్తించుతుంది.

ఎక్సయిజ్ సుంకాలు చెల్లించే పరిశ్రమలు ఆదనపు ఉత్పత్తిని సాధించాలంటే అని చెల్లించే ఎక్సయిజ్ సుంకంలో 25 శాతంవరకు టాక్స్ క్రెడిట్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి వీలుగా ఆర్థికశాఖకు అధికారముండాలన్నాడు.

సూపర్‌టాక్స్‌ను, ఆదాయం పన్నును కలిపివేయాలనేది తన అభిప్రాయమని టి టి. కె అన్నారు దీనివల్ల ప్రభుత్వానికి కొంత వ్యయం అయినా, పన్నుల విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని మెరుగుపర్చడానికి వీలవుతుందని చెప్పారు. ఈ రెండు పన్ను

(మిగతా 3 వ పేజీలో)

ప్రత్యక్షపు పన్నులపై టి. టి. కె. సిద్ధాంతం

పెట్టుబడిదార్లకు సంతృప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

ప్రత్యక్షపు పన్నులు-ఆదాయపు పన్ను కార్పొరేట్ పన్ను స్థిరంగా వుంటేనే, పెట్టుబడి సేకరణ సాధ్యమవుతుందని శ్రీ టి. టి. కె. ఆర్థిక మంత్రి శ్రీకృష్ణమాచారి తన బడ్జెట్ ప్రసంగంలో వాదించడాన్నిబట్టి, భారతీయ పారిశ్రామికవేత్తలు, విదేశీ పెట్టుబడిదారులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నదానికి సమ్మతించినట్టే అనుకోవచ్చునని పి. టి. ఐ. విలేకరి వ్యాఖ్యానిస్తున్నాడు. రేపిని బట్టి భవిష్యత్తులో ప్రత్యక్షపు పన్నులు పెద్దగా పెరగకపోవచ్చునని ఆ విలేకరి వివరిస్తున్నాడు.

సామాన్యులకు మేలు అతి స్వల్పం

గుత్త కంపెనీలకు సౌకర్యాలు గణనీయమైనవని బడ్జెట్‌పై కమ్యూనిస్టు సభ్యులవ్యాఖ్యా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

"ఆర్థికమంత్రి కృష్ణమాచారి నేడు పార్లమెంటుకు సమర్పించిన నూతన సంవత్సర బడ్జెట్‌లో పరోక్ష పన్నుల రంగంలో కల్గించిన సౌకర్యాలద్వారా సామాన్యులకు చేసిన మేలు అతిస్వల్పమనీ, అదే సందర్భంలో గుత్త కంపెనీలకు కలుగజేసిన సౌకర్యాలు మాత్రం గణనీయమైనవ"ని కమ్యూనిస్టు సభ్యులు వ్యాఖ్యానించారు

కంపెనీల పన్ను విషయంలో ఆర్థికమంత్రి కలుగచేసిన సౌకర్యాలు చాలవని పారిశ్రామిక వర్గాలకు చెందిన సభ్యులు అన్నారు.

రాగి, ఉక్కు, ముడిపత్తి మీద పన్నులు పెంచడంవల్ల పారిశ్రామికాభివృద్ధి కుంటుపడుతుందని వారన్నారు.

ఈ సంవత్సరం ఆదనంగా భారమైన పన్నులు లేనందుకు కలుపుకు సభ్యులు సంతృప్తిని వెల్లడించారు.

ఇటీవలి సంవత్సరాల బడ్జెటులలో, ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసంలేని బడ్జెట్ ఇదేనని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

సోషలిస్టు సభ్యుడురామమనోహర్ లోహియా ఇలా వ్యాఖ్యానించారు:

"నిరుత్సాహానికి ఈ బడ్జెట్ ప్రతిబింబిం, దారిద్ర్య శీవత పెరుగుతోంది. ప్రస్తుత

(మిగతా 3 వ పేజీలో)

ఆదాయం పన్ను కొత్త రేట్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

1965 66బడ్జెట్ప్రకారంవ్యక్తిగతఆదాయం పన్ను రేట్లు ఈ దిగువ విధంగా వుంటాయి.

ఆదాయం రూ॥ 5 వేల వరకు-	పన్ను శాతాలు.
5001 - 10 వేలు,	250+5 వేల పైన వున్న మొత్తానికి 10 శాతం
10,001. - 15,000	750+10 వేల పైన మొత్తానికి 15 శాతం
15001. - 20 000	1500+20 వేల పైన మొత్తానికి 20 శాతం
20 001 - 25,000	2500 + 20 వేల పై మొత్తానికి 30 శాతం
25001 - 30,000	4000+25 వేల పై మొత్తానికి 40 శాతం.
30 001 - 50,000	6000+30 వేల పై మొత్తానికి 50 శాతం.
50,001 - 70,000	16 వేలు+50 వేలపై మొత్తానికి 60 శాతం,
70001 - అంతకంటే ఎక్కువ	28000 + 0వేలపై మొత్తానికి 65 శాతం

ఇద్దరు పిల్లలున్న కుటుంబీకులు ఈ దిగువ విధంగా ఆదాయం పన్ను చెల్లించవలసి వుంటుంది

ఆదాయం	1964-65 లో ఉన్న పన్ను	1965-66 లో చెల్లించవలసినపన్ను
4,500	30	10
5,000	60	35
7,500	310	295
10,000	685	535
12,500	1060	910
15,000	1560	1285
20,000	2,360	2 085
25,000	3.332	3,221
40 000	10 340	9.285
70 000	26,590	23,585
100 000	44,615	39,160
200,000	115,865	98 472

మధ్యతరగతికి సంబంధించిన కొన్ని వివరాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు ఆదాయపు పన్ను విషయంలో ప్రకటించిన మార్పుల ప్రకారం. మధ్యతరగతివారిపై పన్ను ఈ క్రింది విధంగా పడుకుంది.

అవివాహితులు: పాలిన రు. 2 వేలకు మించిన ఆదాయం వచ్చేవారు ఆదాయపుపన్ను చెల్లించాలి.

వివాహితులు: పాలిన రు.3500లకు మించి ఆదాయం వచ్చేవారు పన్ను చెల్లించాలి.

వివాహితులలో ఒకవిద్దకలవారైతే,3900లు మించిన ఆదాయంపైన, ఇద్దరు విద్దలకలవారైతే రు 4300 లకు మించిన ఆదాయంపైన పన్ను చెల్లించాలి

వీరు చెల్లించవలసిన ఆదాయపు పన్నులో అవివాహితులకు రు. 100, ఏడ్లలు లేని వివాహితులకు రు 170 లు; ఒక విద్దగల వివాహితులకు రు 195 లు ఇద్దరు విద్దలు గల వివాహితులకు రు. 215 లు మినహాయింపు ఇవుతుంది

హైద్రాబాదులో బియ్యం కొరత

స్వేచ్ఛా వాణిజ్య దుర్వినియోగమే కారణమని శ్రీ బలరామరెడ్డి ప్రకటన

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో ఏర్పడిన బియ్యం కొరత స్వేచ్ఛావాణిజ్యాన్ని వర్తకులు దుర్వినియోగం చేయటంవల్ల ఏర్పడిందని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడిక్కడ అన్నారు.

నేడిక్కడ శ్రీ బలరామరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, జంటనగరాలకు ఏలాంటి అవరోధాలు కలుగకుండా నిరాటంకంగాను, సక్రమంగాను బియ్యం సరఫరాకావలదన్న ఉద్దేశ్యంతో,వంటకాలానికికొంచెముండుగా ఈ స్వేచ్ఛావాణిజ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందనీ, కాని ఈ నగరాలలోగల అవాంఛనీయులయిన కొందరు వర్తకులు అనుమతి లేకుండా జిల్లాలో పెద్ద యెత్తున ధాన్యం కొనుగోలుచేసి, రైతెన్నులు లేకుండా ఆ ధాన్యాన్ని మరపట్టించి, చిల్లర వర్తకులకు హెచ్చు ధరలకు అమ్మటం జరిగిందనీ తెలిపారు. ఈ వర్తకులు రాత్రి సమయంలో బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ ధరలకు చిల్లర వర్తకులకు సరఫరాచేసేవారని తెలిపారు. ఈ కారణంవల్ల చిల్లర వర్తకులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకుగాక బ్లాక్ మార్కెట్ ధరలకే ప్రజలకు బియ్యం విక్రయించారని అన్నారు.

ఈ విధంగా బియ్యం విక్రయించిన వర్తకులు అమ్మకం పన్నుకూడా ఎగవేశారని తెలిపారు.

ఈ స్వేచ్ఛా వాణిజ్యానికి అనుమతించటం వల్ల ప్రభుత్వానికి అమ్మకం పన్ను ద్వారా రావలసిన ఆదాయం రాకపోగా, ప్రజలకు సక్రమంగా బియ్యం కూడా అందటం జరగలేదని, హెచ్చు ధర పెట్టి బియ్యం కొనుగోలు చేశారని అన్నారు.

వర్తకుల ఈ దర్యలవల్లనే జంటనగరాలలో తలవని తలంపుగా బియ్యం కొరత ఏర్పడటం జరిగిందని స్పష్టం చేశారు

ఈ ఆహార కొరతను వెంటనే నివారించటానికిగాను విజయవాడ నుండి, తదితర ప్రాంతాలనుండి బియ్యం జంటనగరాలకు తరలించటం జరుగుతుందని తెలిపారు ఈ బియ్యాన్ని 400 చౌక ధాన్యం దిపోల ద్వారాను, 200 కంట్రోలు షాపుల ద్వారాను ప్రజలకు సప్లయి చేయటం జరుగుతుందనీ, మనిషి ఒక్కంటికి 5 నుండి 10 కిలోల బియ్యం వరకు సప్లయిచేయటం జరుగుతుందని తెలిపారు.

జంటనగరాలలో బియ్యంసప్లయివిషయంలో తిరిగి కట్టుబాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ ఇందుకు తీసుకోవలసిన చర్యలు గురించి పరిశీలిస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం అమలులోవున్న స్వేచ్ఛా వాణిజ్యాన్ని కొనసాగించటమూ లేక పూర్వంమాదిరిగా తిరిగి ప్రభుత్వమే నేరుగా బియ్యాన్ని సేకరించడమూ, లేదా వర్తకుల సంఘ-ద్వారా సు నిందితేటు ద్వారాను సేకరించటమూ అనే విషయాలు పరిశీలిస్తున్నట్టు పరిశీలిస్తున్నదని తెలిపారు.

రష్యాఅధికారులతో ఆలిండియారేడియో ఇంజనీరు చర్చలు

మాస్కో, ఫిబ్రవరి 27

భారతదేశానికిరష్యాఇస్తానన్నకిత్తంతమైన వేయికిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌సుగురించి ఆలిండియా రేడియో చీఫ్ ఇంజనీరు శ్రీ అయ్యర్ మార్చి 1 వ తేదీన సోవియట్ అధికార్లతో చర్చలు ప్రారంభిస్తారు.

మొదటిసారిగా మిగులు బడ్జెట్ ప్రతిపాదన

ఆదాయం 2353 కోట్లు; వ్యయం 2116 కోట్లు, మిగులు 237 కోట్లు; రుణ వ్యయం 749 కోట్లు

ప్రభుత్వ పరిశ్రమలద్వారా అదనంగా 45 కోట్లు ఆదాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

రెవిన్యూ వద్దులో ప్రస్తుతమున్న సొయిలో 273 కోట్ల మిగులుతో లోక్ సభలో ఆర్థికమంత్రి కృష్ణమాచారి 1965-66 సంవత్సరపు బడ్జెట్ ప్రతి పాదనలను ప్రవేశ పెట్టారు.

అయితే. వివిధ ఆదాయ వ్యయాలన్నీ లెక్కగట్టిన తరువాత. సంవత్సరానికి మొత్తంపై 10 కోట్లు మాత్రం మిగులు తేలుతుందని శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు

వచ్చే సంవత్సరం రెవెన్యూ శాఖాక్రింద వ్యయం 2,100 కోట్లు వుటుందనీ ఈ మొత్తం ప్రస్తుతం సంవత్సర సవరించిన అంచనాల ప్రకారం వున్న మొత్తంకంటే 11 కోట్లు ఎక్కువని అన్నాడు.

ప్రస్తుతం వున్న పన్నుల ప్రకారం, గత 10 రోజుల క్రితం దిగుమతులపై వెంచిన 10 శాతం సర్‌ఛార్జీతో కలుపుకు పే మొత్తం ఆదాయం 353 కోట్లు వుంటుందన్నాడు. వరిశీలంగా రెవెన్యూ శాఖాక్రింద మిగులు 237 కోట్లు వుంటుంది ఇది ప్రస్తుత సంవత్సర సవరించిన అంచనాల ప్రకారం తేలిన మిగులు కంటే 8 కోట్లు ఎక్కువ.

1965 - 66 సంవత్సరంలో రక్షణ సర్వీసుల క్రింద ఖర్చు 749 కోట్లు వుంటుంది. ఇది 1964 - 65 లో కంటే 82 కోట్లు ఎక్కువ

సివిల్ వద్దుల క్రింద ఖర్చు 1367 కోట్లు వుంటుందని అందనా. ఇది 1964-65 లో కంటే 35 కోట్లు ఎక్కువ. వివిధ రాష్ట్రాలకు కేంద్రపాలిత ప్రాంతాలకు గ్రాంట్లు క్రింద 39 కోట్లు. పరిపాలన శాఖల ఖర్చు 9 కోట్లు. పాంపిక. ప్రజాభివృద్ధి సర్వీసులకు 20 కోట్లు ఖర్చు వుంటుంది.

1965 - 66 లో రెవిన్యూ 125 కోట్లు పెరుగుతుందని ఆర్థిక మంత్రి అన్నాడు ఇందులో రాబడి పన్ను కంపెనీల పన్ను క్రింద 70 కోట్లు. ఎక్సైజ్ సుంకాలద్వారా 54 కోట్లు. కస్టమ్స్ సుంకాల ద్వారా 20 కోట్లు రిజర్వ్ బ్యాంకు వగైరా రాష్ట్రాల ద్వారా వచ్చేలాభాలు 39 కోట్లు వుంటుంది.

రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రుణాలకుగాను 1,114 కోట్లు కేటాయించాలని టి. టి. కె. అన్నారు. ఈ మొత్తం గత సంవత్సరం బడ్జెట్ కేటాయించిన మొత్తం కంటే 104 కోట్లు ఎక్కువ

వచ్చే సంవత్సరం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా వ్యయం మొత్తం 2 225 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికల అర్థు 1 027 కోట్లు. కేంద్రప్రణాళిక అర్థు 1,198 కోట్లు వుంటుంది రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికా పథకాలకుగాను పెట్టేఖర్చులో 650 కోట్లు కేంద్రం నుండి సహాయంగా లభిస్తుంది మిగతా మొత్తాన్ని ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు తన స్వంతవనరుల ద్వారా సమకూర్చుకుంటాయి

రైల్వేలు, పోస్టు టెలిగ్రాఫ్ శాఖలు సివిల్ రంగంలోని మిగతా పథకాలద్వారా తమ సంవత్సరం కేంద్రానికి వచ్చే ఆదాయం గత సంవత్సరం కంటే 45 కోట్లు ఎక్కువవుటుంది.

"సివిల్ రంగంలోని పరిశ్రమలన్నీ ఉత్పత్తిని ప్రారంభించితే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయంవస్తుంది" అని టి. టి కె అన్నాడు.

ప్రజా రుణాల ద్వారా 1965 - 66 లో 270 కోట్లు సేకరిస్తామని చెప్పాడు. చిన్న తరహా పొదుపుద్వారా 135 కోట్లు. విదేశీ రుణాలద్వారా 669 కోట్లకు పైగా వస్తుందని అన్నాడు.

శ్రీ కృష్ణమాచారి తన ప్రసంగంలో ఇంకా యిలా వివరించారు:

ఈ సంవత్సరం బడ్జెట్ అనేక విధాల విలక్షణ మైనది. మూడవ ప్రణాళిక కడపటి సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఇది. రానున్న కాలంలో మనం ఎదుర్కొన వలసిన క్లిష్ట సమస్యల పరిష్కారానికి ఈ బడ్జెట్ మార్గం సుగమం చేయగలదు

అదనపు వ్యయం

కొత్త సంవత్సరంలో కాందీశీకుల పునరావాసానికి అదనంగా 12 కోట్లుఖర్చు చేయబోతున్నాం. అధికధరల అలవెన్సు పెరుగుదల వల్ల 38 కోట్లు అధికంగా అవుతుంది.

ఎరువులను అరీదు చేయడానికి, ఆహార కార్పొరేషన్ ఏర్పాటుకు పెద్ద మొత్తం పెట్టుబడి రూపాలు ఖర్చు అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చే ఖర్చులో 85 కోట్లు పెరుగుతున్నాయి

ఈ వ్యయం పెరుగుదలకు ప్రత్యామ్నాయంగా, ఇతర ఖర్చులను తగ్గించడంద్వారా కొంత మొత్తాన్ని ఆదా చేయడం. రెవెన్యూ వసూళ్ళను మెరుగుపర్చడంవంటి పద్ధతులను అనుసరిస్తున్నాము

కేంద్రం పెట్టుబడిభారాలో ఉక్కు-పరిశ్రమలు, రక్షణ, ఆహార పదార్థాల కొనుగోలు మున్నగు వాటి విషయంలో మొత్తాలు తగ్గించబడ్డాయి

1965-66 సంవత్సరంలో రెవెన్యూ

(మిగతా 3 వ పేజీలో)

సెలవు

మార్చి 1 వ తేదీ సాయంత్రం రోజున మా కార్యాలయానికి సెలవు మార్చి 2 వ తేదీ విశాలాంధ్ర వెలువడదు. పునర్దర్శనం మార్చి 3 వ తేదీన.

మేనేజరు
విశాలాంధ్ర.

ప్రభుత్వం రుణభారం 7,183 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

1965 మార్చి నెలాఖరుకు మనదేశంలో ప్రభుత్వ రుణ భారం 7183 కోట్లు కాగలదు. ఇది 1965-66 సంవత్సరాంతానికి 7,842 కోట్లకు పెరుగుతుంది

ఇందులో రు 2763 కోట్లు విదేశీయులకు చెల్లి తవలసిన రుణం మిగతాది మనదేశంలోని చెల్లింపవలసిన రుణాలను కేంద్ర ఆర్థిక మంత్రి నేడు తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.

అమెరికాలో యూనివర్శిటీ విద్యార్థుల నిరాహారదీక్ష

దక్షిణ వియత్నామ్‌లో వాషింగ్టన్ అనుసరిస్తున్న విధానాన్ని ఖండిస్తూ

బెర్లిన్ (ఓహియో), ఫిబ్రవరి 27

అమెరికాలోని ఓహియో రాష్ట్రంలోని విశ్వ విద్యాలయంలో 34 గురు విద్యార్థులు దక్షిణ వియత్నామ్‌లో అమెరికా విధానాన్ని ఖండిస్తూ 48 గంటల నిరాహారదీక్షను ప్రారంభించారు.

దక్షిణ వియత్నామ్‌లో యుద్ధ విరమణకు అమెరికా పూనుకోవలసి దర్యణ జరపాలని, ఆ దేశం నుండి విదేశీ దళాలను త్వరగా ఉపసంహరించడానికి వీలుగా సంప్రతింపులు ప్రారంభించాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు ఆ విద్యార్థులు జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు

విద్యార్థులు తాము గొప్పవారు కావడం ద్వారా భారతదేశానికి ప్రతిష్ఠ చేకూర్చాలని రక్షణమంత్రి శ్రీ చవాన్ ఎయిర్‌ఫోర్సు విద్యార్థులకు ఉపదేశించారు.

సాలీనా రు. లక్ష ఆదాయం వచ్చేవారికి రు. 5వేలు పన్నుతగ్గింపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28

వ్యక్తిగత ఆదాయంపై, ముఖ్యంగా హెచ్చుమొత్తాల వ్యక్తిగత ఆదాయాలపైపన్ను తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో చేసిన ప్రకటన దృష్ట్యా, సంవత్సరానికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేవ్యక్తులకు రు. 5 వేలు పన్ను తగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకడునేడిక్కడ వివరించారు.

ఈ సంవత్సరం బడ్జెట్‌లో రక్షణ శాఖకు అదనంగా కేటాయించిన రు. 32 కోట్లలో రు 27 85 కోట్లు పైనావిక బలం పెంచడానికి అర్పు చేస్తున్నారు.

1965-66 సంవత్సరంలో ఆహార పదార్థాల కొనుగోలుకు రు. 555 63 కోట్లు కేటాయించారు.

కేంద్రబడ్జెట్ సంగ్రహ రూపం

(లక్షల రూపాయలలో)

	1964-65 అంచనాలు	1964 65 సవరించిన అంచనాలు	1965-66 బడ్జెట్
ఆదాయం	21,24 30	22 28,41	23,53,09
			-6 38
వ్యయం	29,41 31	19,99,26	21 16 45
	+32,99	-2,29,15	+2 36,61
			- 8,38
పెట్టుబడి బడ్జెట్			
ఆదాయం	19 92 99	20 37,70	21 88 95
			- 6 38
వ్యయం	19 14 89	19,95 05	20,98 77

విశాలాంధ్ర

సంఘవిద్రోహులకు సౌకర్యాలు

1965-66 సంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి సమర్పించిన బడ్జెట్ ప్రతిపాదనల్లో ఒకే ముఖ్యాంశం కనిపిస్తున్నది

గుత్తదనాన్ని చలామణిలో పెట్టటం ద్వారానూ, గుప్త కంపెనీలపై అదిపత్యం చలాయించటం ద్వారాను ఆర్థిక వ్యవస్థను తారుమారు చేస్తున్న సంఘ విద్రోహులకు, మోసకారులకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నది పన్నుల భారంతో నిత్య జీవితం దుర్భరమై బాధపడుతున్న పేద మధ్య తరగతి ప్రజానీకానికి విచ్చం వేసినట్లు రెండు మెతుకులు వేసి అంతటితో సంతృప్తి పడమని ఉసరదిస్తున్నది

ఈఏడు రెవిన్యూ శాఖాలో 237 కోట్ల మిగులుతో బడ్జెటు సమర్పించినందుకు ఆర్థికమంత్రి తనను తానే ప్రశంసించుకున్నాడు ప్రభుత్వ పరిశ్రమలద్వారా ఈఏడు అదనంగా 45 కోట్ల ఆదాయం వస్తుందనికూడా తెలియజేశాడు

కాగా ప్రజలపై పన్నులభారాన్ని తగ్గించటానికిగాని, ధరలను తగ్గించటానికి తోడ్పడే సమర్థవంతమైన చర్యలు ఏవీ సూచించలేదు

కాలిజోళ్లు, సైకిళ్ళు, సైకిళ్ల, ట్యూబులు మొదలగు వస్తువులపై ఎక్సైజ్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించింది. ఈ తగ్గింపువలన సహజంగా ఆ వస్తువుల ధరలు తగ్గాలి కాని ఆ వస్తువులనుత్పత్తిచేసే వ్యాపారులు అలా తగ్గించకపోతే, ఈ పన్నులను తిరిగి విధిస్తామని ఆర్థిక మంత్రి అంటున్నారు కరోసిన్, పంచదార వంటి నిత్య జీవితావసర వస్తువులపై ఎక్సైజ్ డ్యూటీ అలాగే కొనసాగుతుంది.

దిగుమతిచేసుకునేవస్తువులు, స్టీల్‌లెస్ స్టీల్, మొదలైన కొన్ని వస్తువులమీద దిగుమతి సుంకం పెరిగింది వారం రోజుల క్రితం ప్రభుత్వం విధించిన పది శాతం దిగుమతి సుంకానికి ఇది అదనం కనుక ఈ సరుకులు, వాటితో తయారయ్యే వివిధ వస్తువుల ధరలు పెరిగే సూచనలున్నాయి.

ఆహార ధాన్యాల ధరల తగ్గుదల అతి ముఖ్యవిషయం. ప్రభుత్వం ఆహారధాన్యాల కార్పొరేషన్ ఏర్పరచి, కొన్ని చోట్ల ధాన్యసేకరణ చేస్తున్నది. కేవలం ఈ ఒక్కచర్య ఫలితంగానే ధరలు తగ్గుముఖం పడతాయని కృష్ణమాచారి ప్రకటించటం మోసం.

ఆహార వస్తువుల ధరలు 1964 సంవత్సరంలో 20.5 శాతం పెరిగాయని వారం రోజుల క్రితం పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక సమీక్షలో ఆర్థిక మంత్రే అంగీకరించారు ఇతర సరుకుల ధరలూ పెరిగాయే గాని తగ్గలేదు.

గత రెండు నెలలుగా ఆహార ధాన్యాల ధరలు అక్కడక్కడ స్వల్పంగా తగ్గినట్లు కనిపించినా అనేకచోట్ల నిల్వదారులు సరుకునే దాచివేసి కృత్రిమ కరువును సృష్టిస్తున్నారు. గత సంవత్సరం ఆహారధాన్యాలను విపరీతంగా దిగుమతి చేసుకోవలసి వచ్చినందున, విదేశీ మారకం విపరీతంగా హరించుకు పోయిందనికూడా ఆర్థికమంత్రి అంగీకరించారు.

కాని ఆహార స్వయం సమృద్ధి సాధనకుగాని, ఆహారోత్పత్తి పెంపుదలకుగాని ప్రభుత్వం ఎట్టి చర్యలూ తీసుకోవటంలేదు.

బోకు ధాన్య వ్యాపారాన్ని నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించి, సక్రమ భూసంస్కరణల ద్వారా అధికోత్పత్తికి సమర్థవంతమైన చర్యలు తీసుకునే వరకూ ఈ సమస్య పరిష్కారంకాదు. ప్రభుత్వం అట్టిచర్యను తీసుకునే సూచన ఏదీ కనపడటం లేదు.

ఇప్పటికే తమపై పన్నుల భారం హెచ్చుగా ఉన్నదని, తమ కష్ట భారాన్ని తగ్గించమని గత నెల రోజులుగా పెట్టుబడిదారీ వర్గాలు విపరీతమైన పద్ధతిని చేశాయి ఈ పద్ధతికి ప్రభుత్వం లొంగింది.

సూపర్ టాక్సును ఆదాయపు పన్నుతో కలిపివేశారు. తద్వారా ప్రభుత్వానికి 3.6 కోట్ల ఆదాయం తగ్గుతుందని ఆర్థికమంత్రి అన్నారు. ఎస్టేటు డ్యూటీ, బహుమతులు పన్నుల విషయంలో ధనిక వర్గాలకు మరి కొన్ని సౌకర్యాలు కల్పించాడు. ఈ చర్యలన్నిటి వలన గుత్తవర్గాలకు దాదాపు 40 కోట్ల వరకు ప్రభుత్వం సౌకర్యం కలిగించింది

ఇంతకంటే పెద్ద సౌకర్యాన్ని, మరోరూపంలో ప్రభుత్వం కలిగిస్తుంది

గుప్త ధనాన్ని మూడు నెలల లోగా ప్రభుత్వానికి స్వాధీనం చేసినట్లయితే, అందులో 60 శాతం మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూందని, మిగతా 40 శాతాన్ని ఆ వ్యక్తి భాతాకు- జమకడతామని, ఆ వ్యక్తి పేరు బైటపెట్టమని కూడా ఆర్థిక మంత్రి ప్రకటించారు దీనింతోడు ఆ వ్యక్తి చెల్లించే మొత్తకి పన్నులపై 5 శాతం రిబేటు ఇస్తామని కూడా అన్నాడు

ఈ సౌకర్యం, పూర్తిగా అనుచితం సంఘ విద్రోహశక్తులకు, మోసకారులకు ప్రభుత్వం లొంగుబాటు చూపడమే

దేశంలో గుప్తధనం 3 లేక 4 వేల కోట్ల రూపాయల వరకు చలామణిలో ఉన్నదని అందనా ఈ ధనం హెచ్చుభాగం పన్నుల ఎగవేత రూపంలో ప్రభుత్వాధికారుల కన్నుగప్పి సమకూర్చుకున్నదే ఈ గుప్త ధనాన్ని తిరిగి చలామణిలో పెట్టి సరుకుల ధరలను పెంచటానికి గుత్త వర్గాలు అనేక మాయోపాయాలు అవలంబిస్తున్నారు

హుండీలనే పేరుతో దొంగ ప్రామిసరీనోట్లు సృష్టించి, ఎవరివద్దనో తాము అప్పురూపంగా డబ్బు పొందినట్లు లెక్కలలో సమోదు చేస్తున్నారు ఇటీవల బొంబాయిలో జరిగిన దాడుల ఫలితంగా ఈ మోసం ఎంత విస్తృతంగా జరుగుతున్నదో బొధపడ్డది

బ్యాంకింగ్ పరిశ్రమ లాబాచీ ఉండబట్టే గుప్తధనం చలామణి ఇంత విస్తృత రూపంలో సాగుతున్నది ప్రైవేటుబ్యాంకులలో బినామీ వ్యక్తులచే గుప్తధనాన్ని డిపాజిట్ చేయించి, ఆ ధనాన్ని మరొకరికి మార్చించే పద్ధతి అమలు జరుగుతున్నది ఒక రూపాయి ఆదాయం కూడా లేని వ్యక్తిపేర, లక్షల రూపాయల బ్యాంక్ అకౌంట్లు నిర్వహించబడుతున్నాయి

కనుక ప్రభుత్వం గుప్త ధనం చలామణిని పూర్తిగా అరికట్టాలంటే, ప్రయివేటు బ్యాంకులను జాతీయం చేయాలి.

గుప్తధనాన్ని బైటకు లాగటానికి ప్రభుత్వం చేస్తున్న దాడులలో అసలు నేరస్తులు తప్పించుకుంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ నంతా గుప్పెటలో పెట్టుకున్న సుమారు 20 గుత్త కుటుంబాలవారున్నారు వారిపై ఇంతవరకూ ఎట్టి చర్యా తీసుకోలేదు

పేద ప్రజానీకం, రైతాంగం, మధ్యతరగతి ప్రజ శిస్తులు, పన్నులు చెల్లించలేక పది, ఇరవై రూపాయలు బాకీపడ్డా, ఆస్తులను జప్తుచేసి, పంటలను స్వాధీనం చేసుకొని విద్వాంసిణ్యంగా ప్రవర్తించే ప్రభుత్వం గుత్తవర్గాలకు సౌకర్యం ఎందుకు కలిగించాలి?

గుత్తవర్గాలకు ప్రభుత్వానికి గల సన్నిహితత్వానికిది ఒక తార్కాణం మాత్రమే

గుత్తవర్గాలకు ఇన్ని సౌకర్యాలు కలిగించినా, ప్రభుత్వం ఆశించిన ఫలితం మాత్రం కలగబోదు.

ప్రభుత్వ బలహీనతలను తమ స్వార్థ ప్రయోజనాలకు ఎలా వినియోగించుకోవలెనో గుత్త వర్గాలకు బాగా తెలుసు. సౌకర్యాలిచ్చినకొద్దీ మరి కొన్ని సౌకర్యాలకై ఒత్తిడి చేయటమే వారి పద్ధతి. ప్రభుత్వంలోవలనే గుత్త వర్గాల తరపున పనిచేసే బలీయమైన ఒక వర్గం ఉన్నందంగతి విదితమే.

ఆర్థిక వ్యవస్థపై విదేశీ ప్రయివేటు పెట్టుబడుల ఆధిపత్యాన్ని పెంచే ప్రమాదకరమైన దర్యలను ప్రభుత్వం ఇదివరకే తీసుకున్నది. ఆ చర్యలన్నిటినీ ఆర్థిక మంత్రి సమర్థించుకుంటున్నారు విదేశీపెట్టుబడి స్వదేశీ పెట్టుబడి అనే విచక్షణగాని, ప్రభుత్వరంగమూ, ప్రైవేటురంగమూ అనే వ్యత్యాసంగాని ప్రభుత్వానికి లేదని కృష్ణమాచారి అంటున్నారు

అలాంటప్పుడు సోషలిజం స్థాపన తమ లక్ష్యమనే బూటకపు ప్రకటనలను ప్రభుత్వ మెందుకు చేయాలి?

తమ లక్ష్యాలుగా పేర్కొనే ఆశయాలన్నిటినీ గాలికి వదలి, గుత్త వర్గాలకు సంఘ విద్రోహ శక్తులకు, మోసకారులకు సౌకర్యాలు కలిగించే బడ్జెటును శ్రీ కృష్ణమాచారి ప్రవేశపెట్టారు.

అధికార భాషాచట్టం సవరణ

నూటికినూరుపాళ్లు సంతృప్తి పరచగలదని శ్రీభక్తవత్సలం వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 27

అధికార భాషా చట్టానికి చేయబోయే సవరణ రాష్ట్ర ప్రజల అవసరాలను నూటికినూరు పాళ్ళు తీర్చగలదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అన్నారు

నేడిక్కడ పత్రికా విలేకరులతో శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూమద్రాసు రాష్ట్రప్రజలపై హిందీబలవంతంగారుద్దటంజరగదని, హిందీతో పాటు ఇంగ్లీషుకూడా మనం కోరినంతకాలం వరకూ అధికార భాషగా కొనసాగగలదని తెలిపారు, హిందీని అధికార భాషగా తీసివేసే సమస్యలేదని కూడా అన్నారు.

"మనం కోరినంత కాలం హిందీతోపాటు ఇంగ్లీషు కూడా కొనసాగగలదని నెహ్రూ యిచ్చిన హామీకి ప్రస్తుత పరిస్థితుల్లో కాననరూపం కల్పించాలి మనం కోరేది కూడా అదే" అని శ్రీ భక్తవత్సలం అన్నారు.

త్రిభాషా సూత్రాన్ని శ్రీ భక్తవత్సలం ప్రస్తావించి, ఈ సూత్రాన్ని 1957 నుంచి మద్రాసు రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు.

ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం చేసిన నిర్ణయం గురించి ప్రస్తావించి, హిందీ భాషా రాష్ట్రాల ప్రజలు ఇంగ్లీషు గాక మరొక భారతీయ భాషను, ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాలకు చెందిన భాషను అధ్యయనం చేస్తారని తెలిపారు, మన భాషను హిందీ రాష్ట్రాల ప్రజలు చదవాలని కోరినప్పుడు మనం కూడా వారి భాషను చదవవలసివుంటుందని శ్రీ భక్తవత్సలం అన్నారు

అధికాహారోత్పత్తి పథకాలు

లోక్‌సభలో శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

ఆంధ్ర కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి, బెంగాల్ సభ్యుడు శ్రీ ప్రభాత్‌కార్, ఇంద్రజిత్‌గుప్తా, శ్రీమతి రేణూచక్రవర్తి మరో 21 మందిసభ్యులు ఆహారోత్పత్తినిఅధికంచేయడానికి ప్రభుత్వం తలపెటినదర్యలేమిటని అడిగిన ఒకప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం 23 వ తేదీన లోక్‌సభకు ఒక ప్రకటన సమర్పించారు.

మొత్తం వ్యవసాయాభివృద్ధి పథకాలలో భాగంగానే యీ కృషి జరుగుతున్నది. అని మంత్రి తమ ప్రకటనలో చెప్పారు. తృతీయ ప్రణాళిక గడచిన రెండు సంవత్సరాలలో కొన్ని నిర్దిష్ట ప్రాంతాలలో సాంద్ర వ్యవసాయ పథకాలు అమలు జరపబడ్డవనిచెప్పారు.

మైనర్ ఇర్రిగేషన్, భూసార సంరక్షణ, ఎరువుల సంపిణీ, పంటల రక్షణ మొదలైన పథకాలకు ప్రాధాన్యత యివ్వబడుతూ వుంది 1964 జూన్‌లో ముఖ్య మంత్రులశాఖ చేసిన నిర్ణయానుసారం గత కొలది మాసాల్లో ఎర్రు కూరగాయలు, పాలు, గ్రుడ్లు చేపలు, మొదలైన ఎన్ని ఆహారాల వుత్పత్తిని పెంచే విషయం గూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతున్నదని ఆయన తెలియజేశారు.

శ్రీ ఈశ్వరరెడ్డిగారడిగిన ఒక ఉప ప్రశ్నకు జవాబుగా మంత్రి శ్రీ పానవాడ్‌భాన్ ప్రణాళికలో కేటాయించిన మొత్తాలకు అదనంగా మరో రు 15 కోట్లను యిందుకు అదనంగా మంజూరు చేయటం జరిగిందని చెప్పారు.

మరో ప్రశ్నకు జవాబుగా శ్రీ సుబ్రహ్మణ్యం గత సంవత్సరం 4 లక్షల టన్నుల నత్రజని ఎరువుల సంపిణీ జరిగిందనీ, ఈ సంవత్సరం మరో 8 లక్షల టన్నుల సంపిణీ జరుగుతుందని చెప్పారు. మైనర్ ఇర్రిగేషన్ పథకాల నీరిగ్ పెంచడానికి నిర్ణయించబడిందనికూడా తెలియజేశారు.

శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు-బెంగాల్) అడిగిన మరోప్రశ్నకు సమాధానంగా మంత్రి, సాంద్ర వ్యవసాయ పథకాలు అమలు పరిచంగా గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మద్రాసురాష్ట్రాలలో పంటలు 4-5 శాతం పెరుగుదల పెరిగాయనీ, ఐతే మిగతారాష్ట్రాలలో చెప్పుకోదగ్గ పరిణామ లేకపోయిందనీ చెప్పారు.

శ్రీ హుకుమచంద్ కచ్‌వాయ్ అడిగిన మరో పూరక ప్రశ్నకు సమాధానంగా రైల్వే లైన్ల మార్జినులలో వుండే భూములను సాగుకిచ్చే యోచన యేమీలేదని మంత్రి చెప్పారు.

పెట్టుబడిదారీ సామ్యవాదవిధానాల తారతమ్యం

బర్మామంత్రి వివరణ

రంగూన్, ఫిబ్రవరి 26

బర్మా విప్లవ సమితి సభ్యుడు, వ్యవసాయ మంత్రి కర్నల్ తాంగ్‌కియా వ్యవసాయదారుల గోష్ఠిలో ప్రసంగిస్తూ సోషలిస్టు వ్యవస్థలో ఒక వ్యక్తిని మరో వ్యక్తి దోపిడీ చేయడమనేది ఉండదని. శ్రమికులు తమ శ్రమ ఫలాలను న్యాయమైన విధంగా అనుభవించడం జరుగుతుందని అన్నారు.

మార్చి 2 న జరుగనున్న రైతుల దినోత్సవ వందర్యంగా ముందు ఈ గోష్ఠిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గోష్ఠికి ప్రతినిధులతోపాటు 50 వేల మంది రైతులు హాజరయ్యారు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజల అవసరాలకన్నా పెట్టుబడిదారుల లాభాలకే ప్రాధాన్యత ఇవ్వబడుతోందని. అందువల్ల కార్మికుల శ్రమశక్తి దోచుకో బడుతోందని వ్యవసాయమంత్రి అన్నారు. సోషలిస్టు సమాజంలో వ్యవసాయదారులు తమ లాభాల కోసమేగాని ఇతరుల పొక్కసాలను వింపటానికి కృషి చేయటం జరగదని అన్నారు.

మానకారులకు సౌకర్యాలు కలిగించే బడ్జెటును శ్రీ కృష్ణమాచారి ప్రవేశపెట్టారు.

'సోషలిస్టు శిబిరం ఐక్యశక్తి అజేయం'

సోషలిస్టురాజ్యాల ఐక్యతను పటిష్టంచేసేందుకు రష్యా సకలకృషి చేస్తుందని కొసిగిన్ ఉద్ఘాటన

మాస్కో, ఫిబ్రవరి 27

సోషలిస్టు శిబిరం ఐక్యశక్తి అజేయం సామ్రాజ్యవాద దురాక్రమణ గనక ఒకవేళ సంభవిస్తే దానిని ఆదిలోనే అణచివేయగల శక్తి సామర్థ్యాలు సోషలిస్టు శిబిరానికి ఉన్నాయి సోషలిస్టు రాజ్యాలు పరస్పరం సౌహార్దతతో ఉన్నాయనే విషయంలో ఎవరూ సందేహించరాదు సోషలిస్టుదేశాల ఐక్యతను పటిష్టం చేయడానికి సోవియట్ యూనియన్ సర్వదా కృషిచేస్తుందని సోవియట్ ప్రధాని కొసిగిన్ తన పెలివిజన్ గోష్ఠిలో ఉద్ఘాటించారు.

(ఈ ఉపన్యాసాన్ని అందినంతవరకు విన్న సుక్ష్మంగా యిచ్చాం — సం.)

కొసిగిన్ తన పెలివిజన్ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

'హనోయ్, ప్యాంగ్యాంగ్‌ల పర్యటన సందర్భంలో మేము పెకింగ్‌లో రెండుసార్లు నిలిచాము. అక్కడ కామ్రేడ్స్ మావో-సే టుంగ్, లీ షావ్ చీ చౌ-ఎన్-లై, టింగ్ సియావో పింగ్, చెన్ యీ తదితర చైనా నాయకులతో సంభాషించాము.

పరస్పర ప్రయోజనాత్మకమైనసమస్యలపై సర్వోన్నతమాటంగా అభిప్రాయాలను పరస్పరం తెలుపుకొన్నాము

అంతర్జాతీయ పరిస్థితి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం, మనపార్టీలు, దేశాలమధ్య సంబంధాలకు సంబంధించిన సమస్యలపై చర్చించాము.

సంభాషణలలో సోవియట్ ప్రతినిధివర్గం సోవియట్ కమ్యూనిస్టుపార్టీయొక్క సోవియట్ దేశంయొక్క వైఖరిని వివరించింది. లెనినిస్టు సంతాకు మేము దృఢంగా కట్టుబడి వున్నాం ఈ ఎంతా కమ్యూనిజాన్ని నిర్మించే సంతా జాతీయ విముక్తి ఉద్యమాలను, విప్లవకారుల లోకాన్ని బలపరచి సామ్రాజ్యవాదంతోపోరాడే సంధా ప్రపంచ యుద్ధాన్ని నిరోధించి విశ్వ సాంఘిక వ్యవస్థలగాల దేశాలమధ్య శాంతియుత సహజీవనాన్ని పెంపొందించే సంధా.

సౌహార్ద్ర సంప్రీతి భావం

పార్టీ పరోభివృద్ధికీ, సోషలిస్టు దేశాల మధ్య సంబంధాల పెంపుదలకూ సోషలిస్టు రాజ్యాల సంప్రదాయం, సౌహార్ద్రత ఐక్యతలకు ప్రత్యేక ప్రాధాన్యం వున్నదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని ఇబ్బందులను అధిగమించడానికీ, మార్క్సిజం లెనినిజం సూత్రాల ప్రాతిపదికపైనా, ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మాస్కో ప్రకటన ప్రాతిపదికపైనా సూత్ర బద్ధంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యపరచడానికి మేము కృషిచేస్తున్నాం.

పెకింగ్‌లో మా సంభాషణల సందర్భంలో సోవియట్-చైనా దేశాలమధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల అభివృద్ధికి సంబంధించిన అనేక సమస్యలపై సంభాషించాము. ఈ సమస్యలకు అవరణీయమైన పరిష్కార మార్గం మన ఉభయదేశాలకూ అత్యంత ప్రధానమైనది.

చైనా నాయకులతో మా సమావేశాలూ సంభాషణలూ ఉపయోగకరమైనవని మేము విశ్వసిస్తున్నాము. ఇవి మన సంబంధాలు ఇరోధింగా పెంపొందగల అవకాశాలను సృష్టించడానికి ఉపకరించాయి.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో పాటమరించిన విభేదాలు, ఇబ్బందులు వెంటనే పరిష్కార మయ్యేవి కావు

నిర్దిష్టమైన విభేదాలు

దేశాల దారిద్ర్యకాభివృద్ధికి సంబంధించిన కొన్ని ప్రత్యేక లక్షణాలు వివిధ ఘట్టాలలో ఈ అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేకస్వభావం-వీటికి సంబంధించి మౌలికమైన అభిప్రాయ భేదాలున్నాయనే విషయం మాకు తెలుసు ప్రతి దేశంలో ప్రత్యేక లక్షణాలు, జాతీయ ప్రత్యేకతలు అనే నిర్దిష్టమైన దారి త్రక పరిస్థితి మూలంగా ఉత్పన్నమయ్యే ఈ విభేదాలను యే ఒక్కరూ నిర్మూలించరాదు

అయినప్పటికీ ఇలాంటి ప్రత్యేక లక్షణాలు, ప్రత్యేక స్వభావం, సోషలిస్టు అంతర్జాతీయ మహా సూత్రాలతో మిళితమై ఉన్న ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ యొక్క ఉమ్మడి లక్ష్య సాధనలో అవరోధాలు కావు. ఈ వాస్తవాన్నే మార్క్సిజం, లెనినిజం బలం నిరిడీకృతమై వుంది. మన పవిత్రమైన సోషలిస్టు అంతర్జాతీయతా సూత్రాల ఆదరణకే మన పార్టీ నిర్వివాదంగా పట్టుబడుతుంది లేనిపోరాటం కొనసాగించింది. కొనసాగిస్తూ వుంది కూడా. సోషలిస్టు వర్గత అనే లక్ష్యాన్ని ముందుకు కొనిపోవడానికి ఐక్య కార్యాచరణను బలోపేతం చేయడానికి ఒకేశ్రేణిగా సమైక్యం కావడం, మన అంతరంగిక విధి, అలానే ఇది అన్ని కమ్యూనిస్టు పార్టీలు, విప్లవ శక్తులన్నింటి విద్యుక్త ధర్మం.

సోషలిస్టు శిబిరం యొక్క సమైక్య బలం అజేయం, సోషలిస్టు రాజ్యాలలోని శ్రామిక ప్రజలేగాదు, అంతర్జాతీయ శ్రామిక వర్గంకూడా దీనిని విశ్వసిస్తూవున్నది. సోషలిస్టు రాజ్యాలు ఐక్యంగాను, సౌహార్ద్రతతోనూఉన్నాయన్న విషయం ఎవరికీ సందేహం ఉండరాదు, ఒక వేళ సామ్రాజ్యవాద దాడి సంభవించే పక్షంలో తమ భూభాగాలను సంరక్షించుకొని, సామ్రాజ్యవాద దురాక్రమణదారులను అణిచివేసే అణచివేయగల సామర్థ్యం సోషలిస్టు శిబిరానికి వుంది.

సోషలిస్టురాజ్యాల ఐక్యతను దృఢతరం చేయడానికి సోవియట్ యూనియన్ సర్వకృషి చేస్తుంది. అదే సమయంలో మన విధానం పీడితజాతులకీ జాతులకీ వ్యతిరేకంగాఉద్దేశించినదిగాదు

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు తదితర దేశాలతో సహా సర్వ ప్రపంచ ప్రజానీకంతో పాటు అంతర్జాతీయ ఉద్రిక్తత సడలి పూర్వ సాహార్ద్రత నిరాయుధీకరణకూ, జాతి ప్రజా భద్రతకు పోరాటం సాగించడానికి మనం సంసిద్ధంగా వున్నాం."

ఓల్గాగ్రాడ్ ప్రజలకు భారత్ బహుమతి

మాస్కో, ఫిబ్రవరి 26

వీర పుత్రుల నగరమైన 'ఓల్గాగ్రాడ్' నగరక్షణలకు మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ నేడు వెండితో తయారు చేసిన భారత ప్రభుత్వ చిహ్నాన్ని భారత ప్రభుత్వం తరపున, ప్రజల తరపున బహూకరించాడు

ఈ బహుమతిని ఇచ్చేందుకు శ్రీ కౌల్ ప్రత్యేకంగా ఓల్గాగ్రాడ్ నగరానికి చేరాడు (గతంలో ఈ పట్టణాన్ని స్టాలిన్‌గ్రాడ్ అని పిలుస్తుండేవారు) క్రిందటి సంవత్సరం భారత రక్షణశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ ఈ నగరాన్ని దర్శించి, హృదయానందాన్ని పొందారని, ఆయన కోర్కె ననుసరించి ఈ బహుమతిని అందజేస్తున్నానని శ్రీ కౌల్ తెల్పారు

ఆయన ఇలా అన్నారు:

'గత సంవత్సరం సెప్టెంబరు మాసంలో భారత రక్షణశాఖామంత్రి ఈనగరాన్ని దర్శించి ఎనలేని తీవ్రమైన అనుదారుభూతులను పొందారో నా కాయన తెలియజేశారు. ఈ నగరంలో చూచిన ప్రతి వస్తువు ఆయనను అనందదోలికల్లో ఊగించినట్లు ఆయన నాకు చెప్పారు రోటి ప్రజల శాంతి సౌభ్యాలకై తమ అనువు లర్పించిన అమరవీరుల స్మారకంగా ఈ బహుమతిని అందజేస్తున్నాను.

ఓల్గాగ్రాడ్ నగర వీర ప్రజలకు భారత రక్షణశాఖ మంత్రి పంపిన శుభాకాంక్షలను, అభినందనల నందజేయటానికి ఎంతో సంతసిస్తున్నాను"

బహుమతి నందుకు టూ ఓల్గాగ్రాడ్ నగర మేయరు కొరొనిన్ ఈ విధంగా అన్నారు

ఓల్గాగ్రాడ్ ప్రజలను గురించి, అమరవీరుల నగరమైన ఈపట్టణాన్ని గురించి మీరు ఎంతో ఆదరంతో పల్కిన పలుకులకు అభివందనాలందజేస్తున్నాను. భారత ప్రజలు పంపిన ఈ బహుమానం శాంతి, స్నేహాలకు చిహ్నం. సోవియట్-భారత దేశాల మధ్య స్నేహానుబంధాలు మరింత పటిష్టంకావాలని మేం నాంచిస్తున్నాం బహుమతిని పంపినందుకు భారత రక్షణశాఖామంత్రికికూడా ఆయన అభినందనలు చెప్పారు.

దక్షిణ వియత్నాం:

దురాక్రమణ కొనసాగింపుకు అమెరికా కొత్తసాకు

న్యూయార్క్, ఫిబ్రవరి 28

అమెరికా వియత్నాంలో తన దురాక్రమణ యుద్ధాన్ని విస్తరింప జేసేందుకు దక్షిణ వియత్నాంపై ఉత్తర వియత్నాం దురాక్రమణ పూనుకున్నదంటూ కొత్తసాకులతో నేడు వాషింగ్‌టన్‌లో ఒకశ్వేతపత్రం ప్రకటించింది

దక్షిణ వియత్నాంలో శాంతి నెలకొంటే అమెరికా తన బలగాలను ఉపసంహరించుకొనడానికి తన సంసిద్ధతను భద్రతా సంఘానికి తెలిపింది

అయితే ఈ పరిస్థితిని దక్షణవియత్నాంపై ఉత్తర ఎయత్నాం దురాక్రమణను నిలిపివేసి అక్కడ శాంతి నెలకొల్పు తామని హామీ యిచ్చే పక్షంలో జరుగుతుందని చెప్పింది

ఈ విషయాన్ని తెలుపుతూ బ్రాన్సలోని అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ భద్రతా సంఘ అధ్యక్షునికి ఒక లేఖ అందజేశారు ఈ లేఖను అందజేస్తున్న తరుణంలోనే 'ఉత్తరాదినుండి దురాక్రమణ' అనే పేరుతో విన్న వాషింగ్టన్‌లో ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించారు

ఈ శ్వేతపత్రం, దీనిలోని ప్రకటనలు అమెరికా విధాన లో కొత్త మలుపును సూచిస్తున్నాయని అమెరికాపత్రికలు పేర్కొన్నాయి

దక్షిణ వియత్నాంలో ప్రమాదాన్ని ఆ దేశంలో సాగే గెరిలా పోరాటంగా ఇక ఎంతో కాలం పరిగణించ దమనీ 'ఉత్తర వియత్నాం దురాక్రమణల'ను ఎదుర్కొనడానికి ఎదురు దాడులు సాగిస్తారని ఈ పత్రికలు వ్యాఖ్యం చెప్పాయి

స్టీవెన్‌సన్ విన్న బ్రాన్స ప్రధాన కార్యదర్శి యూథాంట్‌తో రెండు గంటలపాటు సమావేశం జరిపి వియత్నాం విషయమై సంభాషించారు.

వియత్నాంనుండి అమెరికాపై నికలగాలను హుందాతనతోనవసంహరించుకోవాలనీ శాంతి సంప్రదింపులు కొనసాగాలనీ, యూథాంట్ గత పత్రిక సమావేశంలో విజ్ఞప్తిచేసిన విషయం పాఠకులకు విదితమే.

ఉత్తర వియత్నాంపై బురోపణలు

దక్షిణ వియత్నాంకు వ్యతిరేకంగా ఉత్తర ఎయత్నాందురాక్రమణకొనసాగిస్తున్నదని అమెరికావారు ప్రకటించిన శ్వేతపత్రంలో దూషణ ప్రచారం సాగిందాడు,

ఈ దురాక్రమణ దండయాత్ర లాంటిదని పేర్కొన్నది.

దక్షిణ వియత్నామ్‌లో శాంతి నెలకొనే పక్షంలో అక్కడను డి అమెరికా తన సైన్యాలను ఉపసంహరించడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపింది.

దక్షిణవియత్నాంలో యుద్ధం కొత్తస్థాయికి చేరుకు బూపూడుతుందని ఉత్తర వియత్నాంను దిసైనికులు సాంకేతికులు, రాజకీయ కార్యకర్తలు, ఎదారకులు, గూఢచారులు భారీ యెత్తున దక్షిణ వియత్నాంలో ప్రవేశిస్తున్నట్లు ఆరోపించింది

భాషావివాదం

అస్సాం విద్యార్థుల ఆందోళన ఉపసంహరణ

పండిత నెహ్రూ వాగ్దానాలను అమలు పరుస్తూ ద్విభాషా సూత్రాన్ని కొనసాగించుకూ వాటికి చట్టబద్ధమైన హామీలను కలిస్తామని పార్లమెంటు ఉభయ సభలలోనూ రాష్ట్రపతి తమ ప్రసంగం ద్వారా యిచ్చిన హామీలను పురస్కరించుకొని, అస్సాంలోనివిద్యార్థి హిందీ వ్యతిరేక ప్రదర్శనలు ఉపసంహరింపబడ్డాయి ఈ హిందీ వ్యతిరేక ఆందోళనకు గౌహతి అంతర్కళాశాల విద్యార్థి సంస్థ పిలుపునిచ్చింది ఈ ఆందోళనా కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవలసిందిగా ఆ సంస్థ యీనెల 17వ తారీఖున ఒక ప్రకటనలో తెలియచేసింది.

హిందీయేతర ప్రజలు తమ యిష్టాను సారంగా ఇంగ్లీషు అవసరాన్ని కొనసాగించుకోవచ్చునన్న హామీలతీర్మాన సమ్మేళన ఆందోళన కార్యక్రమాలు అవసరమని కూడా ఆ విద్యార్థి సంఘం తన ప్రకటన లో తెలియజేశారు, సమ్మెలద్వారా సాధించవలసిన దానిని సాధించడం జరిగిందని అటు వంటప్పుడు యింకా సమ్మె కొనసాగింపు సుంచిదికాదని ఆ ప్రకటనలో వుంది.

ఫిబ్రవరి 16 నుండు గౌహతి విశ్వవిద్యాలయానికి విద్యార్థులు హాజరుకాలేదు. ఒక సమావేశంలో భాషా సమస్య ప్రభుత్వ దర్యలను వ్యతిరేకిస్తూ ఇంగ్లీషు అధికార భాషగా హిందీయేతర ప్రజల ఉష్టానుసారం వుండాలని అన్నారు.

సానుభూతి

మద్రాసులో హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో దనిరోయిన వారికి సానుభూతి తెలియచేశారు, అదేరోజు సాంగ్, మాలిగాన్, లకు చెందిన విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు. వివిధ జిల్లాలలో ప్రదర్శనలు, జరుపుతూ హిందీ సినిమాపోస్టర్లను చింపుతూ ప్రదర్శనలు జరిపారు, అస్సాం సాహిత్యసభ గూడా ఒక ప్రకటనచేస్తూ రాష్ట్రాలలోహిందీని బలవంతంగా ప్రవేశ పెట్టకూడదని ఇంగ్లీషును ఉపయోగించడానికి హిందీ భాషేతర రాష్ట్రాల ప్రజలకు దట్టబడ్డమైన హక్కులను కల్పించాలని కోరింది.

పరపర రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్ త్రిపురలో హిందీ వ్యతిరేకోద్యమం విజృంభించడం, స్థానిక పత్రికలు ద్విభాషాసూత్రాన్ని నొక్కి చెప్పడం దృష్ట్యా అస్సాంకూడా యీ ప్రదర్శనలకు గురి అవుతుందని భావించబడింది.

అస

బీహార్‌లో మే 1 న 2400 ప్రభుత్వ డాక్టర్ల రాజీనామా

మార్చి 31 లోగా తమ కోర్కెలు అంగీకరించబడనిపక్షంలో

పాట్నా, ఫిబ్రవరి 27

మార్చి 31 లోగా బీహార్ ప్రభుత్వం తమ వేతనాలను పెంచేందుకు, పని పరిస్థితులు మెరుగు పర్చేందుకు సిద్ధపడకపోతే బీహారు రాష్ట్ర ప్రభుత్వంక్రింద పనిచేస్తున్న 2400 డాక్టర్లు మే 1 న రాజీనామాలు చేస్తారని ప్రకటన వెలువరించింది.

బీహార్ రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ డాయం దాస్ అధ్యక్షత వహించారు.

సంఘ సభ్యుల రాజీనామాలను నివారించేందుకు, ప్రభుత్వంతో రాయబారాలు జరిపేందుకు 18 మంది సభ్యులతో ఒక కార్యనిర్వహణ సమితి ఎన్నుకోబడింది.

రాష్ట్రంలోని డాక్టర్ల వేతనాలను పెంచేందుకు, పని పరిస్థితులను మెరుగుపర్చేందుకు తగు చర్యలు గైకొనవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరవలసిందిగా కార్యనిర్వహణ సమితిని ఈ సమావేశం అభ్యర్థించింది.

సమావేశానంతరం డాక్టర్ల సంఘ అధ్యక్షులు శ్రీ యం. దాస్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విన్న కానన మండలిలో డాక్టర్ల వేతనాలను సవరిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకొనే ఈనిర్ణయం గైకొన్నామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుండి బియ్యం దొంగ రవాణా నిరోధానికి చర్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 27

ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలనుండి ఇతర రాష్ట్రాలకు ఆహారధాన్యాల దొంగ రవాణాను అరికట్టేందుకు ముఖ్యంగా బియ్యం దొంగరవాణాను అరికట్టేందుకు గాను నల్గొండ డి.ఎస్.పి. నలుగురు పోలీస్ ఇన్‌స్పెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వం అదనపు సిబ్బందిని కేటాయించింది. ఈ సిబ్బంది ఆంధ్రప్రదేశ్ సి ఐ డి. శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. వీరి ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో వుంటుంది. బ్లాక్‌మార్కెట్లను, దొంగ లారీలను పనులను ఆహార ధాన్యాల దొంగ నిల్వదారులను పట్టుకోవటంలో నేర పరిరోధన శాఖకు వీరు సహాయం కూడా చేస్తూ వుంటారు.

డిసెంబరు నెలలో వినిమయ ధరలసూచి

ఏలూరులో 9 పాయింట్లు పెరుగుదల

హైదరాబాద్ ఫిబ్రవరి 27

విశాఖ పట్టణంలో నవంబరు నెలలో వినిమయ ధరల సూచి 533 పాయింట్లు వుండగా, డిసెంబరునెలలో 541 పాయింట్లకు పెరిగింది. ఏలూరులో నవంబరు నెలలో 606 పాయింట్లు వుండగా డిసెంబరు నెలలో 615 పాయింట్లకు పెరిగింది.

విశాఖ పట్టణంలో డిసెంబరు నెలలో 8 పాయింటు పెరగగా, ఏలూరులో 9 పాయింటులు పెరిగింది. ఈ పెరుగుదల ముఖ్యంగా వస్త్రాలు, కూరగాయలు, నూనెలు, సందర్భాల మొదలగు నిత్యజీవితావసర వస్తువుల ధరల పెరుగుదలవల్ల ఏర్పడింది.

'కాంగ్రెస్ అధికారానికి వస్తే ప్రజాస్వామ్యం ముగించబడినట్లే' కేరళలో జ్యోతిబాసు ప్రసంగం

కాలికట్, ఫిబ్రవరి 27

కేరళలో "ఇతర స్నేహితులతో" ప్రభుత్వాన్ని యేర్పరచినట్లయితే ప్రజాస్వామ్యం, న్యాయబద్ధమైన పరిపాలనకు రక్షించదగిన వని వెన్నుహీరోవద్ద యీ రోజు రాత్రి జరిగిన ఎన్నికల ప్రచార బహిరంగసభలో చూట్లాడుతూ వర్కిసు బెంగాల్ పోటీపార్టీ ప్రతిపక్షనాయకుడు జ్యోతిబాసు అన్నాడు

కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని చేజిక్కుకుంటే, దాని మారుగ ప్రజాస్వామ్య న్యాయబద్ధ పరిపాలన అంతరించి నట్లేనని ఆయన అన్నాడు. కేరళలో కాంగ్రెస్ పార్టీ కూటమి వేళ్ళతో పెకలిస్తారన్న భయంతోనే తమ పార్టీ వారిని ప్రభుత్వం అరెస్టు చేసిందనే జ్యోతిబాసు అన్నాడు.

కేరళలో కాంగ్రెసును ఎదిరించడానికి కమ్యూనిస్టులు భయపడుతున్నారన్న కాంగ్రెస్ అధ్యక్షురాలి కామరాజ్, ప్రకటన విషయాన్ని ప్రస్తావిస్తూ తమ పార్టీకి అటువంటి భయాలు లేవని, కాంగ్రెసే అటువంటి భయం వున్నదని చెప్పాడు.

జ్యోతిబాసు తన ప్రసంగంలో "ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు స్వేచ్ఛాయుతమైన, స్వాతంత్ర్య ప్రజామైనవికావు కారణం మా పార్టీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించింది. కాబట్టి యీ ఎన్నికలు స్వేచ్ఛాయుతమైనవికావు. అయినా ప్రజాస్వామ్యంమీద నమ్మిక వున్నవారం కాబట్టి ప్రభుత్వ పదవిని మేము ఎదుర్కొంటున్నాము. కేరళ ఎన్నికలను భారతదేశమేకాక ప్రపంచమొత్తం గమనిస్తూవుంది" అని అన్నాడు.

పార్లమెంటులో నందాచే ఆరోపించబడిన శ్వేతపత్రాన్నిగురించి ప్రస్తావిస్తూ తాను శ్వేతపత్రం "అబద్ధాల పుట్ట"తప్ప మరొకటి లేదన్నాడు.

చైనా బ్యాంకులో నందా స్నేహితులకు దొంగఖాతాలు వున్నాయని. అందువల్లనే యీ వ్యవహారాన్ని పార్లమెంటులో పెట్టడానికి అంగీకరించలేదని ఆయన తన ప్రసంగంలో అన్నాడు. కాంగ్రెసును ఎన్నికలలో ఓడించి

గ్రోమికోతో కౌల్ చర్చలు

మాస్కో, ఫిబ్రవరి 27

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. యన్ కౌల్ నేడు సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికోను కలుసుకొని వియత్నాం పరిస్థితి గురించి, ఇతర అంతర్జాతీయ విషయాలను గురించి చర్చలు జరిపాడు

కొలది రోజుల క్రితం కొసిగిన్‌ను కలుసుకొని కౌల్ జరిపిన చర్చల కొనసాగింపే ఇది.

గ్రోమికోతో శ్రీ కౌల్ జరిపిన చర్చల వివరాలు ఇంకా తెలియక పోయినా ఉత్తర వియత్నాంకు రక్షణ సహాయం చేయాలని సోవియట్ గట్టిగా భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. దక్షిణ వియత్నాం ప్రజలే తమ భవితవ్యాన్ని నిర్ణయించు కోవాలని రష్యా గట్టిగా కోరుతుంది.

వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని రష్యా కోరుతున్నా అక్కడ నుండి అమెరికా పైన్యాలు పోవాలే అవసమ్య పరిష్కారం కాదని సోవియట్ విశ్వసిస్తోంది. ఉత్తర వియత్నాంకు సహాయపడాలనే నిర్ణయాన్ని రష్యా అమలు జరపటం ప్రారంభించిందని కొసిగిన్ నిన్ననే చెకోస్లొవేకియన్ ప్రసంగంలో అన్నాడా. ఈ విషయాన్నే కౌల్‌తో సంభాషణలో గ్రోమికో మరొకసారి నొక్కి చెప్పారని తెలుస్తుంది

ఐ రా. స. అర్థికసంక్షోభ గురించి కూడా కౌల్ గ్రోమికోతో చర్చలు జరిపాడు.

విద్యుత్ కార్మికులకు వేతన బోర్డు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

విద్యుత్ కార్మికుల పని పరిస్థితుల పరిశీలనకు వేతనాలబోర్డు నియమించబడుతుందని కేంద్ర కార్మికమంత్రి తనకు హామీ ఇచ్చారని ఐ ఎన్ టి యు సి నాయకుడు శ్రీ జగదీష్ నారాయణ్ చౌదరి నేడిక్కడ అన్నారు కేంద్ర కార్మిక మంత్రి సంజీవయ్యను శ్రీ చౌదరి నిన్న కలుసుకున్నారు

విజయవాడలో మాతా స్టూడియోస్ భవనానికి ప్రమాదం

విజయవాడ, ఫిబ్రవరి 27

ఈ రోజు తెల్లవారు ఝామున విజయవాడలోని ఏలూరు రోడ్డు మీద విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ ఎదురుగావున్న రెండు అంతస్థుల భవనం పిట్టగోడ, వరండాతో సహా కూలిపోయి క్రిందపడింది. ఈ భవనంలో ఒక హోటలు మాతా స్టూడియోస్ అనే ఒక ఫొటో స్టూడియో వున్నాయి ఈ సందర్భంలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. కాని హోటలుకు ఎదురుగా రోడ్డుప్రక్కనగలవారుగైడు పైకిళ్ళు పూర్తిగా నాశనమయ్యాయి.

జహీరాబాద్ కమ్యూనిస్టు నాయకుని నిరాహారదీక్ష విరమణ

కలెక్టరు వాగ్దాన ఫలితం

హైదరాబాద్, ఫిబ్రవరి 27

జహీరాబాద్ పట్టణ ప్రాంతంలో ఏర్పడిన తీవ్రమైన ఆహార ధాన్యాల కొరతను అరికట్టుటకు దృష్టికి తెచ్చేందుకుగాను ఫిబ్రవరి 25వ తేదీ నుండి నిరాహారదీక్ష కొనసాగిస్తున్న జహీరాబాద్ పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రామారావు నేడు తన నిరాహార దీక్షను విజయవంతంగా విరమించారు.

తీవ్ర ఆహార కొరతకు గురయిన జహీరాబాద్ పట్టణంలో పంపిణీచేసేందుకు గాను 700 క్వింటాళ్లు బియ్యాన్ని అక్కడకు వెంటనే పంపించే ఏర్పాట్లు చేస్తానని జిల్లా కలెక్టరు అంగీకరించిన మీద శ్రీ రామారావు తన నిరాహారదీక్షను విరమించారు.

పట్టణంలో ప్రతి 500 మందికి ఒక చౌకధాన్యం డిపోను తెరవాలని, రేషను గుడ్డు అమలు పర్చాలని శ్రీ రామారావు డిమాండ్ చేశారు.

పోర్టు సూడాన్ వద్ద రైలు ప్రమాదం

ఖార్తూమ్, ఫిబ్రవరి 27

పోర్టు సూడాన్ సమీపంలో నిన్న పంపించిన రైలు ప్రమాదంలో మరణించిన వారిలో ఇంతవరకూ 23 శవాలు దొరికాయి. ఇంకా వందమందికి పైగా ప్రజలను రైలు పెట్టెల క్రింద నుండి వెలికి తీయవలసివు దని, వీరిలో కొంతమంది ఇంకా ప్రాణాలతో వున్నట్లు ప్రభుత్వ అధికారులు చెప్పారు

తగిన బుద్ధిచెప్పడానికి ఓటర్లకు మంచి అవకాశం వుందని ఆయన తన ప్రసంగంలో అన్నాడు.

బడ్జెట్ ప్రతిపాదనలు

(1 వ పేజీ తరువాయి)

లను కలిపివేయటంవల్ల ప్రభుత్వానికి 3.8 కోట్లు నష్టం వస్తుంది

వ్యక్తిగత ఆదాయాలమీద పన్నులను తగ్గించాడు వ్యక్తిగత ఆదాయాలమీదపన్నులు వేసే విషయంలో ఈసారి రూపొందించినపద్ధతి స్థిరంగా వుంటుందని చెప్పాడు.

శ్రమించకుండా వచ్చే ఆదాయం మీద, పదే అత్యధిక సుంకం 81.25 శాతం వరకూ వుంటుంది. శ్రమించడంద్వారా వచ్చే ఆదాయం విషయంలో ఇది 74.25 శాతం వరకూ ఉంటుంది.

ఆదాయంపన్ను విషయంలోచేసిన మార్పుల వల్ల స్వల్పాదాయ వర్గాలకు, మధ్యరకం ఆదాయం వచ్చే వర్గాలకు కొన్ని సౌకర్యాలు పెరిగాయని మంత్రి అన్నారు.

ఈ మార్పులవల్ల పొదుపు పెరుగుతుందనీ పన్ను ఎగవేయాలనే ధోరణి తగుతుందనీ ఆశిస్తున్నానని టి. టి. కె అన్నారు.

ఎసేట్ డ్యూటీ, బహుమతుల పన్ను విషయంలో ఇప్పుడున్న సౌకర్యాలను పరిరక్షించాడు మినహాయింపులను అధికంచేశారు

ఐ గారం రుణపత్రాలు షర్టీ తారీ చేయ ఎడతాయి వాటికి 7½ శాతం వడ్డీ యిస్తారు

దొంగ డబ్బును కలిగివున్న వ్యక్తులు తమ వద్ద వున్న దొంగడబ్బు తెలియ జేస్తూ ఆ డబ్బులో 60 శాతాన్ని రిజర్వుబ్యాంకులో డిపాజిట్ చేయాలి. మిగతా 40 శాతాన్ని అంతరాలలోకి తీసుకొని ఆ విషయాన్ని ఆదాయపన్ను శాఖకు తెలియచేయబడుతుంది. ఆ వ్యక్తి పేరు బయట పెట్టడం జరగదు అతనిపై ఎట్టి చర్య తీసుకోబడదు.

దొంగడబ్బు కలిగి వున్న వ్యక్తులకు ఈ అవకాశం మూడుమాసాలవరకూ ఉంటుంది.

ప్రస్తుతం ప్రతిపాదించిన పరోక్షపన్నుల వల్ల కంపెనీలమీద వేసే పన్నుల విధానంలో మార్పులు లేవటంవల్ల ప్రభుత్వానికి 42.90 కోట్లు ఆదాయం తగుతోంది.

7 1/2 శాతం వడ్డీకి విదేశాల నుండి రుణం తీసుకోవడం 3 నెలల వరకూ అమ్మకంలో వుంటాయి.

ఈ ప్రతిపాదనల పరిణామం వచ్చే సంవత్సరానికి మొత్తంమీద 3.78 కోట్లు మిగులు వుండవచ్చునని ఆశిస్తున్నానని టి. టి. కె అన్నారు.

ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు:

మన ప్రణాళికా పథకాల అవసరాలు తీర్చే విషయాన్ని గమనంలోకి తీసుకు టూనే ప్రత్యక్ష, పరోక్ష పన్నులను కొంతవరకు తగ్గించుకూ, ఆదాయానికి మించని వ్యయంతో ఈ బడ్జెటును ప్రతిపాదించగల్గాను.

మన పన్నుల వ్యవస్థ, విధానం పరిణామాన్ని ప్రాపించికై వుండాలనే వాంఛకు ఈ బడ్జెట్ తార్కాణం.

బడ్జెటంగా దొంగ డబ్బును బయటపెట్టే పథకంక్రింద ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందో నేనేమీ ఇప్పుడే చెప్పలేను. ఐతే ప్రత్యక్ష పన్నుల విషయంలో కలుగజేసిన మినహాయింపులవల్ల వచ్చే నష్టం దీనివ్వారా పూడుతుందనే విశ్వాసం మాత్రం వుంది వచ్చే ఆర్థిక సంవత్సరం ఖజ్జాంలో మిగులుతో ముగుస్తుంది.

వెల్యాలయిడ్‌లో చేయని పెట్టుబడుల మీద, లాభాలమీద పన్ను పెంచడుతుంది. ఇనుము సరకులపై ఎక్సైజు సుంకం పెరుగుతుంది

రంగులు, రంగులువేసే పరికరాలు, మీద 60 శాతంనుండి 75 శాతానికి, పోర్టబుల్ హైడ్రోలైట్ మీద 40 శాత నుండి 100 శాతానికి; అత్యవసర సూనెలమీద 75 శాతం నుండి 100 శాతానికి, న్యూ ప్రింట్, ఎలెక్ట్రికల్ కరకు వేసే కాగితం మినహా, మిగతా కాగితాల మీద 50 నుండి 75 శాతానికి పన్నులు పెరుగుతాయి.

కొన్ని వస్తువుల ధరల తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

కారిజోళ్ళు, గ్రామఫోన్లు, సైకిలు విడిభాగాలు కొన్నిటి ధరలు ఎక్సయిజు సుంకాల తగ్గింపు ఫలితంగా తగ్గుతున్నాయి.

ఒక జతకారి జోళ్ళ ధర 10 శాతం తగ్గుతుంది, సైకిల్ రిమ్‌లు నాలుగుశాతం స్పోక్‌లు రెండు శాతం తగ్గుతాయి సైకిల్ టైరు. ట్యూబులూకూడ కొద్దిగా తగుతాయి. గ్రామఫోన్లు, వాని విడిభాగాలు ఇరవయిశాతం తగ్గుతాయి.

కంట్రోల్లు నూలు బట్టలమీద 50 శాతం వరకూ ఎక్సయిజుపన్ను తగ్గుతుంది.

పన్నులలో మార్పులు చట్టబద్ధం చేసే బిల్లు

లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

1965-66 బడ్జెట్ ప్రతిపాదనలు క్రోడీకరించే బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడులోక్‌సభలో ప్రవేశపెట్టారు

శ్రీ కృష్ణమాచారి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన ప్రత్యక్ష పరోక్షపు పన్నుల మార్పులను చట్టబద్ధం చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది

2½ లక్షల రుణానికి ఏలూరు పురపాలక సంఘం అభ్యర్థన

ఏలూరు, ఫిబ్రవరి 27

భూమిసేకరణ అభివృద్ధిపథకాల అమలుకు, రాష్ట్ర నిధులనుండి 2 లక్షల 45 వేల రూపాయలను అవ్యవసరించండని, ఏలూరు పురపాలక సంఘం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది

హారెండుకు చెందిన రూడిలిబెర్‌చెట్స్ అనే వ్యక్తి మూడువేల మీటర్ల స్పేటింగ్ పరుగు పందాన్ని 4 నిమిషాల 28 సెకండ్లలో పూర్తి చేసి కొత్త ప్రపంచరికార్డు సృష్టించాడు.

యాడికిలో కమ్యూనిస్టుపార్టి సభపై రౌడీల దౌర్జన్యం

రాళ్లు వేస్తున్న వారెవరో తెలిసికూడా పోలీసుల మౌనం; ఏ చర్య తీసుకొనని లాలూచీ

యాడికి, ఫిబ్రవరి 26

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శాసన సభ్యులు అయిన శ్రీ వి కె ఆదినారాయణరెడ్డిగా రుపన్యసిస్తున్న యాడికి బహిరంగసభపై రౌడీలు రాళ్ళువేసి దౌర్జన్యం జరుపుతూన్న పోలీసువారు మౌనం వహించి చూచుకొన్నారు. 40 మంది వ్యక్తులపై రిపోర్టు నిచ్చినా యింతవరకు ఎవరిపైనా ఎట్టి చర్య తీసుకొనలేదు అరెస్టు చేయలేదు.

తాడిపత్రి తాలూకా యాడికిలో ఫిబ్రవరి 10 వ కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభ జరిగింది. సభకు వేములపాడు పంచాయతీ బోర్డు ఉపసర్పంచ్ శ్రీ ఆర్. శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. 1000 మంది హాజరైనారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వి. కె వెంకట్రామిరెడ్డి, శ్రీ పి. వెంగమనాయుడు, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వి కె. ఆదినారాయణరెడి (యం.యల్ ఏ) గార్లు మాట్లాడారు.

శ్రీ ఆదినారాయణరెడ్డిగారు తమప్రసంగంలో ఆహార సంక్షోభంవల్ల దేశంలో ఎంతవిపరీతమైన పరిస్థితులు యేర్పడినాయో వివరించారు. తర్వాత తాడిపత్రి తాలూకాలో యేర్పడిన గ్రామ కక్షలను ప్రస్తావించి కొంత మంది కాంగ్రెస్ బురుజు వేసుకొని, పోలీసువారు, డాక్టర్లు తాము చెప్పినట్లు వింటూరని, చెప్పుకొంటూ అదే ఒక వృత్తిగా పనిచేస్తున్నారని తెలిపారు గ్రామాల్లో అమాయక రైతుల అస్తులు కాజేయడానికి, ఒకరి అస్తులు మరొకరి పేర వ్రాయించి తగాదాలు పెంచడం పోర్జరీలు, దొంగ వత్రాలు తయారు చేసి కోర్టుల కెక్కించడంద్వారా లిక్విడ్ రస్తాలకు తగాదాలు పెట్టించడం, తుపాకులు రివాల్వర్లు నల్లబజారు కొట్లాటలను ప్రోత్సహించడం దొరికినంత వరకు అస్తులు చేయడం తిరిగి అడిగితే తిరగబడడం బెదిరించడం ఇలాంటివన్నీ సర్వసాధారణంగా తాలూకాలో జరుపుతున్నారని చెప్పారు. గ్రామాలో ఈ దుర్మార్గ దర్యలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టి నిలబడి పోరాడుతూంటే తాలూకా పార్టీ కార్యదర్శియైన శ్రీ వెంగమనాయుడుగారిని యిప్పటికి మూడుసార్లుగా హత్యచేయడానికి ప్రయత్నించారనీ యిప్పుడు బహిరంగంగా తనను చంపుతామనీ వెంగమనాయుడుగారిని చంపుతామనీ చెపుతూ, ఈ రెండు గుండ్లగొడ్డళ్లు పట్టుకొని బ్రదర్శనలు చేస్తున్నారనీ ఈ ప్రభుత్వంలోన్యాయం ప్రజాకంటాలనుకుంటేరక్షణ వుండేమాటం గూడా అగుపడడంలేదనీ, తెలియజేశారు. జిల్లా పోలీసు అధికారులు రాజకీయ ప్రయత్నాలు సాగిస్తున్నారు. గనుక తాను యింతకంటె ఎక్కువ వివరాలు, పేర్లు చెప్పడం మంచిదికాదు కనుక చెప్పడం లేదన్నారు.

ఇతరులనే శ్రీ వి. కె ఓబిరెడ్డి తమ్ముడు కొండారెడ్డి వక్తారు. నా రాయణరెడ్డి (వేములపాడు) బ్రాహ్మణపల్లె నారాయణరెడ్డి హరిజన పెద్దన్న అతని అల్లుళ్ళు దాదవరుడులు మొత్తం 40 మంది దాడా సభికులపై రాళ్ళవర్షం కురిసించారు.

సభకు తాడిపత్రి నుండి తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు యాడికి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు, ఏడు మంది రిజర్వు పోలీసులు, కొందరు లోకల్ పోలీసువారు బందోబస్తుకు వచ్చినారు అయినప్పటికీ అల్ల గుంటనేసు రాళ్లవేశారు సభకు వచ్చినవారిలో రాళ్ళ దెబ్బలు 8 మందికి తగిలాయి నల్లూరిని హాస్పిటల్‌కు పంపారు 40 మందికై రిపోర్టు యివ్వబడింది కాని ఈ పటన జరిగినపుడు ప్రత్యక్షంగావున్నా, రాళ్ళు వేస్తున్నవారిని పోలీసులు అరెస్టు చెయ్యలేదు తర్వాతగూడా యింతవరకు ఎవ్వరినీ అరెస్టుచేయలేదు. అధికుడు యాడికి ప్రజల జోక్యంవల్ల రాళ్లువేసిన వారు వెళ్లిపోయారు ఇదిచూసి గ్రామంలోవున్న ప్రజలంతా ఆసహ్యించుకొన్నారు. పోలీసువారు వారిపై వెంటనేతగుదర్యతీసుకోనందుకు నాడా చాలామంది పెద్దలు ఆశ్చర్యపోతున్నారు

సభలో ఎవరనీ వ్యక్తిగతంగా పలకు మాట ఎత్తి దూషించలేదనీ వున్న విషయాలను చెప్పిన ఒక రాష్ట్రమంత్రి యాడికి చరిత్రలో ఇదే మొదటిసారని, యాడికిలో అనుకొంటున్నారు (మి. వి.)

ప్రతిపాదనలయెడ పారిశ్రామికుల అసంతృప్తి

బొంబాయి ఫిబ్రవరి 27

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదనల యెడ పరిశ్రమల రంగంలో కలిగిన నిరుత్సాహం బడ్జెట్ ప్రకటనకు పూర్వం కన్న తరువాత బొంబాయి షేర్ మార్కెట్‌లో ఈ క్వింటాలాలా ధర రెండు నుండి అయిదు శాతం వరకూ తగడంలో కనిపించింది.

పత్తి, నూనెగింజలూనహా నగరంలోని వ్రధాన సమకుల వ్యాపారం చాల మందకొడిగా సాగింది. ధరల మార్పులు చాల కొద్దిగా వున్నాయి. ఇనుప దురాణాలపద్ద ధరలు కొద్దిగా పెరుగుదలను సూచించాయి. ఆ వస్తువులమీద ఎక్సయిజు సుంకాల పెంపుదల వానిలో ప్రతిబింబించింది.

నగరంలోని చిల్లర వర్తకులు బడ్జెటులో పన్నులు వేస్తారనే అభిప్రాయ తో బడ్జెటు ప్రకటనకు పూర్వం సిగరెట్లు దాక్షెట్లు అగ్గిపెట్టెలు, గాజుసామాన్లు మొదలయిన వాని మీద ధరలు పెంచేశారు. బడ్జెటు ప్రకటనతర్వాత మరల తగ్గించారు.

వ్యక్తులమీద పన్నులు తగ్గించడమూ, జనం వాడుకొనే బట్ట, కాగితం, తోళ్ళు సైకిల్ టైర్లు మొదలయిన అనేక వస్తువుల మీద సుంకాలు తగ్గించడమూకూడ ఆర్థికమంత్రి చేసిన బడ్జెటు ప్రతిపాదనలు సంతోషం కలిగించేయి. ఈ వస్తువుల వ్యాపారం చురుగ్గా సాగింది. వాని ధరలు బాగా కొద్ది గొప్ప తగ్గించి అమ్మేరు.

ఆర్థిక మంత్రి ఏడాదికి 43 కోట్లవరకూ ప్రత్యక్ష పన్నులు తగ్గిస్తున్నామని ప్రకటించారు. పరిశ్రమల యజమానులమీదా, వ్యాపారస్తులమీదా ఇదివరకే తక్కువగావున్న పన్నుల నాయన ఈ విధంగా ఇంకా తగ్గిస్తున్నారు. గుప్త ధనం బయటపెడితే సౌకర్యాలు కలిగిస్తామనికూడా ఆర్థిక మంత్రి అన్నారు

"ధరల పెరుగుదల నరికట్టేదుమానివి. వ్యాపార వర్గాల పంపు వ్యతిరేక చర్యలు నడవిపేసేందుకుగాని తీసుకోదలచిన చర్యలేవీ ఈ ప్రతిపాదనలో కనబడడంలేదు ఈబడ్జెటు గుప్త సంస్థలు బలపడడానికి, అదాయాల హెచ్చు తగ్గులు మరింత పెరగడానికి తోడ్పడుతుంది."

ప్రతిపాదనలయెడ పారిశ్రామికుల అసంతృప్తి

బొంబాయి ఫిబ్రవరి 27

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదనల యెడ పరిశ్రమల రంగంలో కలిగిన నిరుత్సాహం బడ్జెట్ ప్రకటనకు పూర్వం కన్న తరువాత బొంబాయి షేర్ మార్కెట్‌లో ఈ క్వింటాలాలా ధర రెండు నుండి అయిదు శాతం వరకూ తగడంలో కనిపించింది.

పత్తి, నూనెగింజలూనహా నగరంలోని వ్రధాన సమకుల వ్యాపారం చాల మందకొడిగా సాగింది. ధరల మార్పులు చాల కొద్దిగా వున్నాయి. ఇనుప దురాణాలపద్ద ధరలు కొద్దిగా పెరుగుదలను సూచించాయి. ఆ వస్తువులమీద ఎక్సయిజు సుంకాల పెంపుదల వానిలో ప్రతిబింబించింది.

నగరంలోని చిల్లర వర్తకులు బడ్జెటులో పన్నులు వేస్తారనే అభిప్రాయ తో బడ్జెటు ప్రకటనకు పూర్వం సిగరెట్లు దాక్షెట్లు అగ్గిపెట్టెలు, గాజుసామాన్లు మొదలయిన వాని మీద ధరలు పెంచేశారు. బడ్జెటు ప్రకటనతర్వాత మరల తగ్గించారు.

వ్యక్తులమీద పన్నులు తగ్గించడమూ, జనం వాడుకొనే బట్ట, కాగితం, తోళ్ళు సైకిల్ టైర్లు మొదలయిన అనేక వస్తువుల మీద సుంకాలు తగ్గించడమూకూడ ఆర్థికమంత్రి చేసిన బడ్జెటు ప్రతిపాదనలు సంతోషం కలిగించేయి. ఈ వస్తువుల వ్యాపారం చురుగ్గా సాగింది. వాని ధరలు బాగా కొద్ది గొప్ప తగ్గించి అమ్మేరు.

పెట్టుబడిదారుల అసంతృప్తి

బడ్జెటు ప్రతిపాదనలు వెలువడిన అనంతరం బొంబాయిలోని వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థలు ప్రకటనలు చేశాయి ఆ ప్రతిపాదనలు పెట్టుబడి మార్కెట్లను పునరుజ్జీవింపజెయ్యలేవనీ, ఆర్థికాభివృద్ధికి తగినంత ప్రోత్సాహం కలిగించలేవనీ వారా ప్రకటనలలో తెలిపారు.

పరిశ్రమలమీద పన్నుల భారం ఏమీతగ్గలేదని బొంబాయి వాణిజ్యసంస్థ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. టాండన్ అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడూ, పారిశ్రామిక యజమాని అయిన శ్రీ జి.డి సోమానీ బడ్జెటు మొత్తం మీద నిరుత్సాహజనకంగా వున్నదనీ అర్థికాభివృద్ధికి తగినంతవేగం, పుష్టి ఇవ్వలేదనీ అన్నారు.

ఎగుమతులను ప్రోత్సహించేందుకై కలిగించిన సౌకర్యాలను విదేశీ వాణిజ్య సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. అద్వానీ అభినందించారు కాని పరిశ్రమలలో ముడి వస్తువులుగా వినియోగించే కొన్ని దిగుమతులపై సుంకాలను హెచ్చించినందుకు సంతాపం తెలిపారు

'బడ్జెట్ ఒక్కటూ చూస్తే మధ్య తరగతులకు, వాడకం దార్లకూ, చిన్న తరహా పరిశ్రమల వారికి సంతృప్తి కలిగిస్తున్న"దని తమిళ్ వాణిజ్య సంస్థవారు అన్నారు.

వాడకం వస్తువులు చాల వానిమీద ఎక్సయిజుపన్ను తగించడమూ, జకాతుమతిపన్ను తగ్గించడమూ మంచివని అన్నారు.

కొత్త పన్నులు వేయనందుకూ, వాడకం వార్ల తమ మోహం కలిగేవిధంగావస్తువులు తగ్గించినందుకూ తమిళనాడు ఆహారధాన్య వర్తకుల సంఘం ప్రతిపాదనలను అభినందించింది.

ఈ బడ్జెటులో గొప్పయేమీ లేదనీ, బహుకొలిగా తయారు చేశారనీ దక్షిణభారత వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ వి. డి. అరుణాచలం అన్నారు.

"కొద్దికాలం క్రితమే 10 శాతం పన్ను వేసి తగినంత ఆదాయం చేకూర్చుకొన్న ఆర్థికమంత్రి ఇప్పుడు చిన్న చిన్న సౌకర్యాలు పరిశ్రమలకూ, వ్యక్తులకు ఇవ్వగలుగుతున్నారు" అన్నారు.

చాలమందికి అంగీకార యోగ్యంగా వుండేలాగ బడ్జెటును తయారు చేయడంలో ఆర్థిక మంత్రి చాలక్రమపడ్డాడు. అన్నారు హిందూస్థాన్ వాణిజ్యమండలి అధ్యక్షులు దందూలాల్ కామ్‌దార్

"గోల్డ్‌బాండులు నెమ్మదిగా విడుదలచేసి వుండవలసింది. ఇప్పుడేకా పూచుకొన్నందుకు అభినందిస్తున్నాను. . దిగువ ఆదాయ స్థాయిలవారికి పన్ను తగ్గింపునకిది మంచి సమయం' అన్నారు.

శ్రీ గోయెంకా అభిప్రాయం

437 కోట్లు అదనపు ఆదాయంవున్నప్పుడు ప్రత్యక్ష, పరోక్షపు పన్నులు మరికొంచెం తగ్గింది వుండవచ్చుననీ, డివిడెండుమీద పన్ను పూర్తిగా రాకపోయినా సగమయినా తగ్గించి వుండవలసిందనీ భారతీయ వ్యాపార పారిశ్రామిక సంస్థల ఫెడరేషను అధ్యక్షులు శ్రీ శె. పి. గోయెంకా (మద్రాసు) అన్నారు.

ప్రస్తుత అర్థికదుస్థితిరీత్యా పన్నులు బాగా తగ్గించడమూ, ప్రభుత్వఖర్చులు బాగా తగ్గించడమూ అవసరం అన్నారు.

బడ్జెటు ప్రతిపాదనలు స్టాకు మార్కెటుకే మాత్రం ఉత్సాహజనకంగా లేవనీ, పొదుపు సొమ్ము వసూలు చేయగలననీ, పెట్టుబడుల మార్కెటును పునరుజ్జీవింప చెయ్యగలననీ మంత్రి అనుకోవడం పట్టి భ్రమ అనీ బెంగుళూరు స్టాక్ ఎక్సేంజి అధ్యక్షులు శ్రీ ఎం. ఎల్ గోపాలచెట్టి అన్నారు.

పట్టణాలలోని అస్తులపై అదనపు పన్ను ప్రతిపాదన పట్టణాలలోని అస్తిపరులను హడావుడిపెడ్తుందని ఇండియన్ వాణిజ్యసంస్థ అధ్యక్షులు శ్రీ కె. సుందరం (కోయంబత్తూరు) అన్నారు.

బట్టలమీద ఎక్సయిజుపన్ను తగ్గింపూ పరిశ్రమలమీద పన్నుల పద్దుబాటూ చూస్తే పన్నులు తగిస్తున్నా రనిపిస్తుందేగాని దాని వలన బట్టల పరిశ్రమకు ఏ మన్నా లాభం వుంటుందా అంటే చెప్పలేనన్నారు ఆయన.

గడిచిన కొద్ది సంవత్సరాలుగా వరసగా హెచ్చు పన్నులు వేస్తూ రావడంవలన తమ కొరకన్నులు చేయకపోవడ

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్ :
మెస్సర్స్ : వినోద్ & కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 148, హైద్రాబాద్-12

గడ్డం గీసుకునేందుకు వేన్నీళ్ళకై రైలును ఆపిన ఘనుడు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26

గడ్డంగీసుకునేందుకు వేడినీళ్ళకోసం, త్రాగడానికి టీ కోసం ప్రయాణిస్తున్న రైలును నాలుగుసార్లు ఆపిన రైల్వే అధికారి ఉదంతం నేడు లోక్ సభలో దర్శకు వచ్చింది.

ఈ విషయాన్ని శ్రీ భగవత్ ఝా ఆజాద్ పేర్కొని ఈ విధంగా గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపడంవల్ల రైళ్ళ రాక పోకల నిర్ణీత సమయానికి విఘాతం కలగదా? అని ప్రశ్నించాడు.

దీనికి రైల్వేమంత్రి పమాదానమిస్తూ ఈ సంఘటనపై దర్యాప్తు సాగుతున్నదని, ఈ విషయమై వార్తా పత్రికలో ప్రచురిత కథనానికి ఇంతవరకూ పూర్తిగా సాక్ష్యాధారం దొరకలేదని ఈ ఘటన యథార్థమైనపక్షంలో ఆ అధికారిని శిక్షించడం జరుగుతుందని చెప్పాడు.

భారతీయులపై పాక్ దళాల కాల్పులు

జమ్ము ఫిబ్రవరి 27

గత రెండు రోజులలో దాంబా, పూంచ్ ప్రాంతాల కాల్పుల విరమణ రేఖవద్ద భారత గస్తీదళాల పాకిస్తాన్ గస్తీదళసభ్యులు కొందరు మరణించారు. ఆ ప్రాంతాలలో ఎత్తులను మేపుకుంటున్న ప్రజలమీద భారత భూభాగంలోనికి చొచ్చుకొనివచ్చి భారత స్థావరాలమీద వారు కాల్పులు జరపడాన్ని బట్టి పరిశీలకులు తాము చూచామని పాకిస్తాన్ దళాలు 39 వేల రౌండ్లు కాల్పులు భారతదళాలు తిరిగి వారిమీద కాల్పులు ప్రారంభించగా వారు వెనుకకు పోయారని బ్రిటిష్ పరిశీలకులవల్ల తెలుస్తున్నది.

విశాలాంధ్రప్రచురణాలయానికి ప్రముఖ రచయితల ఆశీస్సులు

విజయవాడ, ఫిబ్రవరి 27

విజయవాడలో విశాలాంధ్ర ప్రచురణ సంస్థ కొత్త విక్రయశాల ప్రారంభోత్సవం (ఫిబ్రవరి 19) సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ మరికొందరు ప్రముఖులు పంపిన సందేశాలను ఇక్కడ ప్రచురిస్తున్నాం.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

కొత్త విక్రయశాలను నెలకొల్పుతున్నారని తెలుసుకొని, సంతసించాను. ప్రచురణ రంగంలో మీరు మరికొన్ని విజయాలను సాధించాలని కాంక్షిస్తున్నాను"

కొడవటిగంటి కుటుంబరావు

* * *

శ్రీ గిడుతూరి సూర్యం

మీ కొత్త నిత్రయశాల ఎజయవంతం కావాలని మనసారా వాంఛిస్తున్నాను. మీ ప్రచురణ సంస్థకు నా శుభాకాంక్షలు.

గిడుతూరి సూర్యం

* * *

శ్రీ కె. ఈశ్వరదత్తు

మీరు ప్రారంభిస్తున్న కొత్త ప్రయత్నం పూర్తిగా సఫలీకృత మగుగాక! మీ ప్రచురణ సంస్థ నిర్విఘ్నంగా విజయ పరంపరలను పొందగలదని ఆశిస్తున్నాను.

కె. ఈశ్వరదత్తు

* * *

శ్రీ 'భూషణమ్'

సుప్రసిద్ధమైన, ప్రశంసనీయమైన మీప్రచురణ సంస్థ ఉజ్వలభవిష్యత్తుకు మీరు ఇప్పుడు ప్రారంభిస్తున్న కొత్త విక్రయశాల మరొక సోపానం కాగలదని కాంక్షిస్తున్నాను

"భూషణమ్"

* * *

శ్రీ పాటిబండ్ల మాధవరాయశర్మ

అనేక తెలుగు గ్రంథాలను, అనువాదాలను ప్రచురించి, చాలా తక్కువ ధరలకు ఆంధ్ర ప్రజలకు అందివ్వడం ద్వారా మీ సంస్థ అమూల్యమైన సేవచేస్తున్న సంగతి నాకు తెలుసు రాజకీయ ఆర్థిక, వ్యవసాయ తదితర విషయాలపై గ్రంథాలను వెలువరించడంతో పాటు, తెలుగు భాష, సాహిత్యాలకు సంబంధించిన గ్రంథాలను ప్రచురించి, మీరు చేసిన, సేవ అమూల్యమైనది. మీ సంస్థ ఈ ఉత్తమ కృషిని కొనసాగిస్తూ, వర్తమాన ప్రచురణ సంస్థలలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోగలదని నేను నమ్ముతున్నాను మీ సంస్థ వర్ధిల్లాలి

పాటిబండ్ల మాధవరాయశర్మ

* * *

శ్రీ సోమంచి యజ్ఞన్నశాస్త్రి

ఏలూరు రోడ్డుపై ఎదు కొత్త విక్రయశాలను ప్రారంభిస్తున్నారని తెలుసుకొని సంతోషించాను మీ కృషి నిర్విఘ్నంగా సాగుగాక! మీ సంస్థ జ్ఞాన జ్యోతిగా వెలుగొందుగాక!

సోమంచి యజ్ఞన్నశాస్త్రి

* * *

శ్రీ ఆర్. ఎ ఎస్. రామస్వామి

మీ కొత్త ప్రయత్నం అన్ని విధాల జయప్రదమగుగాక.

ఆర్. ఎ. ఎస్ రామస్వామి

* * *

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి

మీరు పుస్తక ప్రచురణము ద్వారా సారస్వతమునకు చేయదగిన్న దోహదము చేసేళ్ళకొనియాడ తగియున్నది.

మీ పుస్తక ప్రచురణ సమారంభము దిన దినాభివృద్ధినంది - ఇత్యాదికాత్యుదయముతో. ఆంధ్ర ప్రపంచమున కానందసంధాయక మగునుగాక.

దీపాల పిచ్చయ్యశాస్త్రి

* * *

శ్రీ హీరాలాల్ మోరియా

విశాలాంధ్ర ప్రచురణలు చిరకాలము ఆంధ్ర సాహితీ మతల్లి పురోగతికి అనన్యసాధ్యంగా సేవచేస్తూ, ఆంధ్రుల కత్యంత సేవకుస్తూవున్నందుకు ఈ వందర్భంగా నాహార్దిక కృతజ్ఞతలందజేస్తున్నాను

ఎక్కడో రచయితలరచనలనూ వెలుగుకోనికి తీసుకొనివచ్చి యథోచితంగా సహకరిస్తూన్న మీ విద్యాణాత్మక భాషా సేవను ఉగ్గడిస్తూన్నాను. ఈ సంస్థ సాహిత్యకగా సాంస్కృతికంగా తెలుగుజాతికి చేకూర్చిన సేవను మరొకమారు అభినందించుతూ చిరకాలం సేవ చేయాలని ఆశిస్తున్నాను.

హీరాలాల్ మోరియా

శ్రీ సి. వి. సుబ్బన్న (శతావధాని)

తమ కృషి విశాలాంధ్ర భూమి సుఖిక్షము చేయవలెనని చరితార్థము కావలెనని, ఆశాంక్షించుచున్నాము.

సి వి సుబ్బన్న

శ్రీ తి. కం. తిరువేంగడాచార్యులు

తమ ప్రకాశన ప్రదర్శనాలందినదిన దిన వృద్ధమై విశాలాంధ్రమున నలుమూలల తన తేజః ప్రసరములచే వుసీతమొసర్చి దేదీప్యమాన యశశ్చంద్రికలచే ఆంధ్ర లోకమును తనియించుగాక!

ఇట్లు
తి. కం. తిరువేంగడాచార్యులు
ప్రధాన కార్యదర్శి సంస్కృత భాషా ప్రచారణీ సభ-చిత్తూరు

రేడియో

మంగళవారం, మార్చి 2
శక 1886 ★ ఫాల్గుణ 11

విజయవాడ

347.1 మీ (340 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం: ప్రసార విశేషాలు: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని: శాస్త్రికృష్ణమాచార్య బదరీనారాయణ సుప్రభాతం: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 దక్షిణరాగం: 7-30 సరోద్. 8-00 అం. వా: 8-15 ప్రాంజలి: 8-30 పి. సూర్యారావు. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 11-30 లలితసంగీతం: 11-45 హై రిలే: 12-15 వార్తలు-వ్యాఖ్యలు. 12-30 హై. రిలే: 1-00 పనితావాణి: 1-30 గానసుధ. 1-40 హిం. వా: 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ఫిల్మ్‌సంగీతం: 8-00 వీణ: 8-30 ఉభయకుశలోపరి: 8-45 లలితసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 హై. రిలే: 10-00 పి. సూర్యారావు: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 భక్తి రంజని (మి.రి): 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం - భక్తి పాటలు: 7-30 గానసుధ. 7-45 రాగమంజరి: 8-00 అం. వా: 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలలకు. 12-15 గీత్. భజన్. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వి. రిలే: 1-30 వాద్య గోష్ఠి: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన. సుగంధంగీత్: 2-10 ఉ వా: 2-20 మల్లిఖార్జున మన్సూర్. 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. వి.వలె: 7-00 తె. వా: 7-15 హై. వి. వలె: 7-45 రేడియో వార్తావాహిని: 8-00 మీరు కోరిన పాటలు: 8-30 హై. ఎ. వలె: 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 విశ్వవిద్యాలయాలకు: 10-00 వివిధ రాగ్: 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)
(హైద్రాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-55 హై ఎ. వలె. 2-01 ఆర్. కనకవల్లి. 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె వా 7-15 గ్రామస్థులకు 7-30 జానపదగేయాలు. 7-45 హై. ఎ. వలె: 8-30 ఆర్ కనకవల్లి 8-45 హై. ఎ. వలె: 9-15 అభిజ్ఞుల అభిప్రాయం. 9-30 హై ఎ. వలె: 10-00 ఆర్. కనకవల్లి: 10-30 హై. ఎ. వలె: 10 35 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళగానం: 7-00 తె. వా. 7-15 సంగీత మంజరి. 7-30 మ. ఎ. వలె. 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి

4190 మీ (7160 కిలోసై.)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు. 12-30 మ ఎ. వలె, 1-00 కోయంబత్తూర్ శకుంతలాదేవి. 1-30 అం. వా: 1-40 గీత మంజరి. 1-50 తె వా: 2-00 మధురగీతం. 2-10 మ. ఎ. వలె. 2 40 ప్రసారసమాప్తి

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 ప్రాంతీయ తెయిపిగళ్. 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు - ఆంగ్లం: 6-30 కార్యక్రమ వివరణ: 6-35 టి. వి. గోపాల కృష్ణన్: 7-00 తె. వా: 7-15 వీణ. 7-30 తమిళ నాటిక: 7-45 తిరుచ్చివలె 8-55 8-30 ప్రస్తుతాంశం: 9-00 అం. వా 9-15 ఆంగ్లమున: 9-30 ఆంగ్లప్రసంగము. 10-00 మ ఎ. వలె. 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

దేశరక్షణచట్టం కొనసాగింపు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సమర్థన

కలకత్తా, ఫిబ్రవరి 26

పశ్చిమ బెంగాల్‌లో దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేసిన రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని కోరుతూ ప్రతిపక్షసభ్యులు రాష్ట్రశాసనసభలో ప్రతిపాదించిన అనధికార తీర్మానం 28-81 ఓట్లతో వీగిపోయింది.

పశ్చిమ బెంగాల్ శాసనసభలోని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సోమనాథ్ లాహిరీ, రివల్యూషనరీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, ఫార్వర్డు బ్లాక్ నాయకులు ఈ తీర్మానాన్ని బలపర్చారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన పోటీ కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ గౌరీ ఖుందూ మాట్లాడుతూ తమపార్టీపై కేంద్రహోంమంత్రి శ్రీ నందాచేసిన ఆరోపణలన్నీ పూర్తిగా అసత్యాలని, వాటిని దేశంలో ఎవరూ నమ్మడం లేదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో దేశరక్షణనిబంధనల క్రింద నిర్బంధింపబడినవారి సంఖ్యమొత్తం 909 కాగా, అందులో 162 మంది మాత్రమే "పెకింగ్ అనుకూల కమ్యూనిస్టు" ముఠాకు చెందిన వారని, మిగతా వారంతా దొంగ వ్యాపారులు, అక్రమ లాభార్జన పరులు, సాంఘిక విద్రోహులని పేర్కొన్నారు.

దేశంలో అవాంతర పరిస్థితి వున్నంతకాలం ప్రభుత్వం దేశరక్షణ నిబంధనను వినియోగించి తీరుతుందని, అయితే, ఆ నిబంధనలను తాము దుర్వినియోగం చేయబోమని ఆయన అన్నారు.

దేశరక్షణచట్టం క్రింద అరెస్టుచేయబడిన వారిని న్యాయస్థానాలలో విచారించవలసిన అవసరం లేదు కనుక, ఈచట్టంక్రింద అరెస్టుచేసిన వారిపై కోర్టులలో కేసు పెట్టడం సేదని శ్రీ పి. సి. సేన్ అన్నారు.

దేశరక్షణకు బాధ్యత వహిస్తున్న ప్రభుత్వానికి అన్ని విషయాలు తెలుసును కనుక ఎవరిపై చర్యలు తీసుకోవాలో నిర్ణయించగలిన స్థితిలో వున్నదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీనుంచి కొంతమంది సభ్యులు చీలిపోయి ప్రత్యేక పార్టీని స్థాపించడంలోని అంతరార్థం ఏమిటని శ్రీ పి. సి. సేన్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సోమనాథ్ లాహిరీని ఉద్దేశించి ప్రశ్నవేశారు.

శ్రీ అంపిరాల ఉత్సవం

విశాలాంధ్ర ప్రచురణాలయం నేటి సాహిత్యానికి ఒక వ్యవస్థ నేర్పరచడంలో నిర్వహించిన పాత్ర చరిత్రలో స్మరణీయమైనది. ఉత్తమ సాహిత్యాన్ని ఆంధ్రుల కందించడంలో మీరు చేస్తున్న సేవ, రచయితల మన్ననలను సహృదయుల మన్ననలను పొందిందని నా దృఢవిశ్వాసం.

వ్యాపార విషయంలో ఉత్తమ సంప్రదాయాలను విశాలాంధ్ర ప్రచురణల సంస్థ ఏర్పరచి, మిగిలిన సంస్థలకు మార్గదర్శకమై నిలిచింది అట్టి పురోగతిని పాదించిన విశాలాంధ్ర ప్రచురణాలయ నిర్వాహకవర్గాన్ని ముఖ్యంగా యీ శుభసమయాన అభినందిస్తున్నాను.

వయస్సున వృద్ధుడు, మనస్సున యువకుడైన శ్రీ తాతాజీ (శ్రీ తాపీ) అధ్యక్షతన, మీ పుస్తక ప్రదర్శనాలను ప్రారంభించడం, మాకు ప్రత్యేకంగా ఆనందదాయకం. రచయితలకు మీరిస్తున్న గౌరవానికిది చిహ్నం. ఆంధ్రులు గర్వించదగిన ప్రజా ప్రచురణ సంస్థగా దాన్ని రూపొందించే బాధ్యత మీ నిర్వాహకవర్గంపై ఉంది. ఆ బాధ్యతను సేవా కాంక్షతో మీరు కొనసాగించుతారని నా విశ్వాసం.

అంపిరాల విశ్వం

శ్రీ కనమతరెడ్డి నారాయణరెడ్డి

విజయవాడలోన మరో
విశాలాంధ్ర "బుక్కు డిపో"
వెలయిస్తోందని విని నే
నెంతో సంతసించాను.
సాహిత్యపు రంగంలో
దక్కని కృషిచేయుటకై
ఇక్కట్టుల లెక్కగొనక
పెక్కుపొత్తముల నిస్తిరి,
మీద్యేయం, మీ యత్నం
మీ పత్రిక సంబంధం
మూడు పూలు ఆరుకాయ
లట్లు వృద్ధిచెందాలి.
పిన్నలకూ పెద్దలకూ
మహిళలకూ మాన్యులకూ
ఎల్లరకూ పుస్తకాలు
కొల్లలుగా అందజేసి
తెలుగునాట విజ్ఞానపు
వెలుగులను నింపారని
వెతాసనగ మీకివినా
శుభాకాంక్షలంపినాము.

ఇట్లు
కనమతరెడ్డి నారాయణరెడ్డి

గొల్లపూడి మారుతీరావు

పుస్తక ప్రచురణలో పాటల పోటి ప్రదానానికై మీరు చేసే ప్రయత్నాలు హర్షింపదగ్గవి మీ ప్రయత్నం విజయవంతం కాగలదని ఆశిస్తున్నాను.

—గొల్లపూడి మారుతీరావు

శ్రీ మధురాంతకం రాజారాం

'విశాలాంధ్ర' సాహిత్యమునకు మీసేవ ఇంగ పెరిగినది మీక్రొత్త ప్రయత్నమునకు దక్కని ఫలితము కలుగగలదనినా. నమ్మకముఅభినందనలు స్వీకరించండి.

మధురాంతకం రాజారాం

మాకు మెత్తనైనా గుండె గట్టిదటు తనను గురించి లాల్ బహదూర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

తాను దుర్బల హృదయుణ్ణికానని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ చెప్పాడు.

నేడిక్కడ శ్రీ శాస్త్రి కేంద్ర వాక్సంఘాలలో ప్రసంగిస్తూ "నా విధానాలు బలహీనమైనవని కొంతమంది చెప్పుకూపుంటారు. నామాట తీరు, పద్ధతులు మృదువుగా వుంటాయి అయితే నేను బలహీనుణ్ణి మాత్రంకాదు. నా గుండె చాలా గట్టిది" అని అన్నాడు

న్యూఢిల్లీలో పెద్ద అగ్ని ప్రమాదం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27

న్యూఢిల్లీలో అంక్ మార్కెట్టువద్ద పెద్ద అగ్నిప్రమాదం జరిగింది. మంటలను ఆర్పివేయడానికి 150 మందిగల అగ్నిప్రమాద నివారణదళం పనిచేస్తున్నది. వివరాలు యింకా అందలేదు.

★ చూడండి! ★

గ్రేట్ ఈస్టరన్ సర్కస్



ఒంగోలు

ఇప్పుడు క్రిక్కిరిసిన జనంతో దిగ్విజయంగా నడుస్తుంది.

200 మంది కళాకారులు, 80 క్రూర మృగములు యీ సర్కస్‌లోని ప్రత్యేకత,

చూడండి.

ఓడలు జలదరించే అనేక సాహస కార్యములతో, అనేక అత్యద్భుత ఫీట్లతో, నవీనపద్ధతులతో సర్కస్ ప్రదర్శనలతో మి మ్ము లను సంతోషపరుస్తుంది.

గుర్తుంచుకోండి! ★ గుర్తుంచుకోండి!!

పిన్నలు, పెద్దలు తప్పకచూచి ఆనందించవలసిన సర్కస్

★ (కొద్ది రోజులు మాత్రమే)

ప్రతి రోజూ 2 ఆటలు సా॥ 6 45 రా॥ 9-45 ఆదివారము 3 ఆటలు. సా॥ 3-30, 6-45, 9-45

రేట్లు: రు. 3-00, రు. 2-00, రు. 1-00, 0.60 పై.

1964-65 బోనసు వత్సరం!

ఎల్‌ఐసి వారి ఆస్తుల ఇదవ మదింపు 1965 మార్చి 31వ తేదీకి జరుగుతుంది ఆ మదింపు తేదినాడు పూర్తి బీమా మొత్తానికి అమలులో వున్న లాభాలతోగల పట్టాలన్నీ లాభాలలో భాగం పంచుకొనుటకు అర్హత కలిగి వుంటాయి.

1963 మార్చి 31వ తేదీకి జరిగిన నాల్గవ మదింపువల్ల ప్రకటించిన కొత్త బోనసు రేట్లు యీ క్రింది విధంగా వున్నాయి.

పూర్తి జీవిత బీమా:	ఎండోమెంటు బీమా:
రు 17.50 వెయ్యికి సాలుకి	రు 14.00 వెయ్యికి సాలుకి

1965 మార్చి 31వ తేదినాడు పూర్తి బీమా మొత్తానికి మీ పట్టా అమలులో వుండేలా చూడడం మీకు లాభదాయకం ఆ తేదీకి ముందుగానే లాభాలతోగల పట్టాను తీసుకొనడంకూడా ప్రయోజనకరం. ఎందువల్లనంటే, యీ క్రొత్త పట్టా ఒక సంవత్సరం బోనసుకు అర్హత కలిగి వుంటుంది.

మీరు బీమా చేసిననాడే మీకు రక్షణ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP/LIC/AS 22 TEL

THE COST TO YOU

—for political, sports and trade news, views and other useful information supplied in one handy package is only a few paise.

This cost would be prohibitive if that source of regular news, views and information were to be suddenly curtailed, or denied you altogether.

This could easily happen, if the present restrictive controls on the import of newsprint and allocation of quotas reach the point where newspapers, no longer able to fulfil their obligations to their readers, are forced to close down.

THE COST TO YOU

from the loss of access to information will be too great to bear

Issued by the Indian & Eastern Newspaper Society

పళ్ళుగల తల్లిదండ్రులు కుటుంబ నియంత్రణకై కౌన్‌టాబ్
గర్భనిరోధక సురుగుమాత్రలనే వాడుతారు.
వాడకం అతి తేలిక, నమ్మకమైనవి, చౌకగా చౌక.
ఇందిరా ప్రభుత్వం అతిరహస్యకంగా అనుమతించినవి.
వాడక విధానం వివరంగా పెట్టెలోపలి కాగితంలో పేర్కొనబడింది



స్మిత్, స్టానిస్ట్రీట్ & కం., లిమిటెడ్
హైదరాబాద్ . విజయవాడ

తప్పక చూడండి! చూచి ఆనందించండి!!

ఈవారమే ఆసియాలో కెల్లా బ్రహ్మాండమైన సర్కస్ ప్రదర్శనల ప్రారంభం!!!

ఆంధ్రదేశములో విజయవాడకే ప్రప్రథమముగా రాక!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

గాంధీనగరం :: జింఖానా గ్రౌండ్‌లో

5-3-65 శుక్రవారం

రాత్రి గం॥8-30 ఆటతో గొప్పప్రారంభం!!

6-3-65 నుండి రోజూ 2 ఆటలు
సా॥ 6-30 రా॥ 9-30

ఆదివారం, పండుగలకు 3 ఆటలు
సా॥ 3-00 6-30 రా॥ 9-30



ఆంధ్రులకు గర్వకారణం ప్రొఫెసర్ కేశవరావు
ఒకేసారి ఎరీనాలో 16 సింహములు, పులులచేత చేయించు చిత్రవిచిత్రమైన పనులు పిల్లలకూ పెద్దలకూ ఆశ్చర్యము గొల్పును
మిమ్ములను పూపిరాడనివ్వకుండా ఇతరప్రోగ్రాములు అనేకములు కలవు

"ఓరియంటల్" సర్కస్

మిమ్ములను ఆనందింపచేయును

విశాలాంధ్ర ఎడ్డాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు వ్యక్తిగత అస్థ ప్రింటర్స్ విజయవాడ 4 - ప్రధాన సంపాదకులు: పేటుపాడు బలరామమూర్తి.